Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 197 | హైదరాబాద్ | బుధవారం 10 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## తెలంగాణ కాంగ్రెస్‌లో..

# కర్ణాటక కుంపటి!

### మంత్రివర్గ విస్తరణ సాధ్యమేనా?

**కదిలిస్తే రచ్చ.. రచ్చ.. తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఆశావహులు**

**మొదటివరుసలో రాజగోపాల్‌రెడ్డి రాహుల్‌గాంధీతో భేటీ**

హైదరాబాద్, జూన్ 09 (ప్రజాతీర్పు ప్రతినిధి)

తెలంగాణలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటిపోయింది. ఇంకా పూర్తిస్థాయిలో మంత్రివర్గం ఏర్పాటు కాలేదు. ఉన్న మూడు ఖాళీలకు ఆశావహుల లిస్ట్ చాంతాడంత ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కాంగ్రెస్‌లో కర్ణాటక రాజకీయ కుంపటి రగులుకుంది. తీవ్ర ఉత్కంఠ నడుమ అక్కడ ముఖ్యమంత్రి మార్పు జరిగింది. ఈ మార్పు తర్వాత కర్ణాటక కాంగ్రెస్‌లో అసంతృప్తి జ్వాలలు మిన్నంటాయి. ఈ వ్యవహారం పార్టీ అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ, పునర్వ్యవస్థీకరణ అంశం చర్చకు వస్తోంది. తాజా పరిస్థితుల్లో కాంగ్రెస్ మంత్రివర్గ విసర్తణ, పునర్వ్యవస్థీకరణ చేస్తే కర్ణాటక కంటే ఎక్కువ అసంతృప్తి వ్యక్తమయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కర్ణాటకలోలా ఇక్కడ ప్రస్తుతానికి

- మిగతా 2వ పేజీలో



# మోదీ @ 4,399

**స్వతంత్ర భారతంలో అత్యధిక రోజులు ప్రధానిగా నరేంద్ర మోదీ సేవలు**

**మాజీ ప్రధానమంత్రి నెహ్రూ రికార్డు బద్దలు**

న్యూఢిల్లీ, జూన్ 9: వరుసగా అత్యధిక రోజులు పదవిలో ఉన్న భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. బుధవారానికి (జూన్ 10, 2026) 4,399 రోజులు ప్రధానిగా పనిచేస్తూ మోదీ మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ రికార్డును అధిగమించారు. 2014 మే 26న తొలిసారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ అప్పటి నుంచి వరుసగా మూడోసారి పదవిలో కొనసాగుతున్నారు. వరుసగా అత్యధిక కాలం పనిచేసిన వారిలో ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ

- మిగతా 2వ పేజీలో




# లక్ష డాలర్ల హెచ్1బీ ఫీజు రద్దు!

**లక్ష డాలర్ల హెచ్1బీ ఫీజు రద్దు!**

**స్వాగతించిన ఎన్నారై సంస్థలు**

**ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్న ప్రభుత్వం**

వాషింగ్టన్: అమెరికా కలల్ని పండించే హెచ్1--బీ వీసా విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ట్రంప్ సర్కారు విధించిన లక్ష డాలర్ల ఫీజును ఫెడరల్ కోర్టు కొట్టి వేసింది. కాంగ్రెస్ ఆమోదం లేకుండానే ఇంత భారీ మొత్తం వీసా ఫీజు వసూలుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం చట్టవిరుద్ధమని మసాచుసెట్స్ రాష్ట్రంలోని బోస్టన్

- మిగతా 2వ పేజీలో




# ఎబోలా తాండవం

**కాంగోలో నెల రోజుల్లో 101 మంది మృతి**

**550 కేసులు నమోదు**

బునియా: ఆఫ్రికా ఖండంలోని కాంగో దేశంలో ప్రాణాంతక ఎబోలా వైరస్ విలయ తాండవం చేస్తోంది. తూర్పు కాంగోలో ఎబోలా వ్యాప్తిని అధికారికంగా ప్రకటించిన నెల రోజుల వ్యవధిలోనే 101 మంది ఈ మహమ్మారి కాటుకు బలయ్యారు. ఇప్పటిదాకా 550 ఎబోలా కేసులు నమోదయ్యాయి. బాధితుల్లో 101 మంది మరణించారు. తూర్పు కాంగోలోని ఇటూరీ ప్రావిన్స్‌లో వైరస్ వ్యాప్తి ఉధృతంగా ఉంది. 90 శాతం కేసులు ఇక్కడే నమోదయ్యాయి. నార్త్ కివూ, సౌత్ కివూ ప్రావిన్స్‌ల్లోనూ ఎబోలా కేసులు వెలుగుచూస్తున్నాయి. ఉగాండా సరిహద్దు వరకూ వైరస్ వ్యాప్తి చెందినట్లు గుర్తించారు. వైరస్ నియంత్రణకు సరైన టీకా గానీ, చికిత్స గానీ లేకపోవడం, ప్రతిస్పందన సవాలుగా మారడం వల్ల కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు కాంగో అధికారులు చెబుతున్నారు. ఇటీవల ఎబోలా వ్యాధి వ్యాప్తికి అరుదైన 'బుండిబుగ్యో' వైరస్ కారణం. దీనికి ఆమోదిత

- మిగతా 2వ పేజీలో

## రాజధానిలో

# వర్ష బీభత్సం

**మల్కాజిగిరి వినాయక్‌నగర్‌లో 13సెం.మీ. వాన**

**గంటల తరబడి రోడ్లపై నిలిచిన వాహనాలు**

**పాతబస్తీలో విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి**

**నేడు 4 జిల్లాలకు భారీ వర్ష సూచన**

హైదరాబాద్, జూన్ 09 (ప్రజాతీర్పు ప్రతినిధి)

హైదరాబాద్ మహానగరంలో మంగళవారం కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. కుంభవృష్టితో దాదాపు అన్ని ప్రాంతాలు వణికిపోయాయి. అత్యధికంగా మల్కాజిగిరి వినాయక్‌నగర్ వార్డు ఆఫీసు ప్రాంతంలో 13 సెం.మీ. వర్ష పాతం నమోదైంది. బన్సీలాల్‌పేట్‌లో 8.75, హిమాయత్‌నగర్ విఠల్‌వాడీలో 7.9 సెం.మీ. వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వరణుడు విరుచుకుపడటంతో నగరం అల్లాడిపోయింది. ముఖ్యంగా పాతబస్తీలో వీధిలైట్ల తీగ తెగి పడడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. చార్మినార్ సమీపంలో చెత్తబజార్‌లో పాతకాలం

- మిగతా 2వ పేజీలో



# రౌడీలా రేవంత్‌రెడ్డి!

**బెదిరింపులు, తాటాకు చప్పుళ్లకు భయపడేవాడిని కాదు**

**నన్ను అడ్డుకునే ధైర్యం, శక్తి ఆయనకు లేవు.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



న్యూఢిల్లీ, జూన్ 9 (ప్రజాతీర్పు): రేవంత్‌రెడ్డి బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆయన రౌడీలా వ్యవహరిస్తున్నాడన్నారు. దీనిపై తెలంగాణ సమాజం ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. తనను అడ్డుకునే ధైర్యం, శక్తి రేవంత్‌రెడ్డికి లేవని చెప్పారు. సీఎంగా ఉన్న వ్యక్తి తనపై అకారణంగా, అన్యాయంగా బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తాను నమ్మిన పార్టీ, సిద్ధాంతం కోసం ఉద్యమాలు చేస్తూ ఢిల్లీ వరకు వచ్చాను తప్ప సీఎం రేవంత్‌లా లక్ష్యాన్ని చేరుకునేందుకు పార్టీలు మారుతూ అధికారంలోకి రాలేదని చెప్పారు. పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తిని కాదని చెప్పారు. మంగళవారమిక్కడ మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రిగా ఉన్నాననే సోయి మరిచిపోయి తెలంగాణలో ఏ రకంగా

- మిగతా 2వ పేజీలో

## ధాన్యం కొనుగోళ్లలో

# తెలంగాణ టాప్



### దేశంలోనే అగ్రస్థానం

**72.30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు**

**రబీలో 59.90 లక్షల ఎకరాల్లో సాగు**

**సాగులో మొదటిస్థానంలో యూపీ**

రంగారెడ్డి, జూన్ 09 (ప్రజాతీర్పు ప్రతినిధి)

దేశంలో 2025-26 యాసంగి (రబీ) సీజన్‌లో వరి సాగు, ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ప్రణాళిక శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, రాష్ట్రంలో రబీ సీజన్‌లోనే 59.90 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దీంతో దేశవ్యాప్తంగా యాసంగి వరి సాగులో సగానికిపైగా విస్తీర్ణం తెలంగాణలోనే నమోదైన ట్లు స్పష్టమైంది. తమిళనాడు, ఏపీ రాష్ట్రాల్లో వరి సాగు తక్కువగా నమోదైంది. తమిళనాడులో 30.76 లక్షల ఎకరాలు, ఆంధ్రప్రదేశ్లో 17.29 లక్షల ఎకరాల్లో మాత్రమే యాసంగి వరి సాగు జరిగినట్లు నివేదికలు తెలిపాయి. నీటి కొరత, సాగునీటి వనరుల పరిమితులు కారణంగా ఇతర రాష్ట్రాల్లో రబీ వరి సాగు తగ్గినట్లు వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. రబీ, ఖరీఫ్ రెండు సీజన్లను కలిపి చూస్తే వరి సాగు విస్తీర్ణంలో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ రెండో స్థానంలో

- మిగతా 2వ పేజీలో



# రేవంత్‌రెడ్డే గులాం

**సీఎం పదవి నిలుపుకునేందుకు నెలనెలా సోనియా కుటుంబానికి ముడుపులు**

**ప్రాజెక్టులు ఆయనకు ఏటీఎంలు**

**మా నాయకులను విమర్శిస్తే సహించం**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

ఆలేరు, జూన్ 9 : సోనియాగాంధీ కుటుంబానికి సీఎం రేవంత్‌రెడ్డి గులాముగా మారాడని, దాని లో భాగంగానే తన పదవిని నిలుపుకోవడానికి నెలనెలా ముడుపులు చెల్లిస్తున్నా డని బీజేపీ రాష్ట్ర

- మిగతా 2వ పేజీలో



## కోటి మంది ఆడబిడ్డలను

# కోటీశ్వరులను చేస్తాం

**3 వేల బస్సులకు మహిళలను ఓనర్లను చేస్తాం.. ఆడబిడ్డలను లక్ష్మీదేవితో కొలిచే సంస్కృతి మనది**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీ చేతుల్లోనే ఉంది.. మహిళలను బీజేపీ, బీఆర్ఎస్‌లు విస్మరించాయి**

**మహిళలతో పెట్టుకుంటే అధికారంలో ఉండరు .. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ**

**సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో మహిళాశక్తి మహాసభ.. 533 బస్సులను ప్రారంభించిన సీఎం**

2లో

# మోదీ @ 4,399

(మొదటి పేజీ తరువాయి)



తొలిస్థానంలో ఉండగా, రెండో స్థానంలో నెహ్రూ 4,398 రోజులు, మూడో స్థానంలో మన్మోహన్ సింగ్ 3,656 రోజులు కొనసాగనున్నారు. 12 ఏళ్ల మోదీ పాలనలో అనేక సంస్కరణలు చేపట్టారు. ముఖ్యంగా స్వచ్ఛభారత్, ప్రత్యక్ష నగదు బదిలీ, పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక పథకాలు, సంస్కరణలకు రూపకల్పన చేశారు. కాగా నెహ్రూ 1947 నుంచి 1964లో తన మరణం వరకు 16 సంవత్సరాల 286 రోజులపాటు 6,131 రోజులపాటు పదవిలో ఉన్నారు. 1952 మే 13 నుంచి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రధానిగా నెహ్రూ 1964 వరకు (4,398రోజులు) కొనసాగారు. 1947 ఆగస్ట్ 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మధ్యంతర ప్రభుత్వ అధిపతిగా నెహ్రూ దేశాన్ని పరిపాలించారు. రాజ్యాంగం ఆమోదం పొందిన తరువాత దేశంలో తొలిసార్వత్రిక ఎన్నికలు 1951- 52లో జరిగాయి. తొలి లోక్‌సభ ఏర్పడి దేశానికి మొట్టమొదటి అధికారిక ప్రధానిని ప్రభుత్వాన్ని అందజేసింది. అందువల్ల, రాజకీయ విశ్లేషకులు, చరిత్రకారులు నెహ్రూ వాస్తవ ప్రజాస్వామ్యబద్ధ పదవీకాలాన్ని 1952 మే 13 నుంచే లెక్కిస్తారు. ఇది వరుసగా 4,398 రోజుల పాటు కొనసాగింది.

# ఎబోలా తాండవం

(మొదటి పేజీ తరువాయి)

టీకా, చికిత్స విధానాలు లేవు. రోగ నిర్ధారణ పరీక్షలను పెంచామని ప్రభుత్వం తెలియజేసింది. గత 24 గంటల్లో 137 నమూనాలను పరీక్షించగా, వాటిలో 35 పాజిటివ్‌గా తేలాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌ఓ) మంగళవారం తెలియజేసింది. ఆసుపత్రుల్లో బాధితులకు చికిత్స అందించేందుకు సరైన ఏర్పాట్లు లేవని ప్రజలు వైద్య సిబ్బందిపై దాడులకు దిగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే కొన్నిచోట్ల వేర్పాటువాద సాయుధ మిలిటెంట్ గ్రూప్‌ల ప్రాబల్యం ఉంది. అలాంటి ప్రాంతాలకు వైద్య సిబ్బంది చేరుకోలేకపోతున్నారు.



## ధాన్యం కొనుగోళ్లలో

# తెలంగాణ టాప్

(మొదటి పేజీ తరువాయి)

నిలిచింది. దేశవ్యాప్తంగా వ్యవసాయ విస్తీర్ణంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

### 75 లక్షల టన్నులు దాటే అవకాశం

రాష్ట్రంలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లు 72.30 లక్షల టన్నులకు చేరాయి. మరో వారం కొనుగోళ్లు కొనసాగనున్న నేపథ్యంలో ఈ సంఖ్య 75 లక్షల టన్నులు దాటే అవకాశం ఉందని పౌర సరఫరాల శాఖ అంచనా వేస్తోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి ధాన్యం కొనుగోళ్లు 40 లక్షల టన్నులలోపే ఉండటం గమనార్హం. దీంతో దేశవ్యాప్తంగా ధాన్యం సేకరణలో కూడా తెలంగాణ ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యత, ఉచిత విద్యుత్ సరఫరా, రైతు భరోసా పథకం, సన్న వడ్లకు బోనస్ వంటి ప్రభుత్వ విధానాలు వరి సాగును ప్రోత్సహిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. అదనంగా ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వమే చేపట్టడం వల్ల రైతుల్లో విశ్వాసం పెరిగి సాగు విస్తీర్ణం పెరిగినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### మొత్తం ఉత్పత్తి అంచనా

ఖరీఫ్‌లో 69.90 లక్షల ఎకరాలు, రబీలో 59.90 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 129.80 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ రెండు సీజన్లలో కలిపి సుమారు 282 లక్షల టన్నుల దిగుబడి వచ్చినట్లు పౌర సరఫరాల సంస్థ వర్గాలు పేర్కొంటున్నాయి. దేశవ్యాప్తంగా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో తెలంగాణ కీలక రాష్ట్రంగా మారుతున్న నేపథ్యంలో, రాబోయే సంవత్సరాల్లో మరింత పెరుగుదల సాధ్యమని వ్యవసాయ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రౌడీలా రేవంత్‌రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి, అక్రమాలకు, దోపిడీకి పాల్పడుతున్నారో ప్రజలందరికీ తెలుసని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల్ని అడ్డగోలుగా అమ్మేస్తున్నారన్నారు. “మీరు రెండున్నరేళ్లుగా ఇచ్చిన హామీల అమలుపై చర్చకు సిద్ధంగా ఉన్నారా? ప్రెస్‌క్లబ్‌లో లేదా అమరవీరుల స్థూపం వద్ద చర్చకు సిద్ధమా?” అని కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు. ప్యాంటుల్లో తొండలు వదలడం, కళ్లు పీకి గోళీలు ఆడడం, పొట్టచీల్చి పేగులు మెడలో వేసుకోవడం వంటి అలవాట్లు తనకు లేవని ఎద్దేవా చేశారు. రేవంత్ తన మీద సంస్కారహీనంగా అనేక రకాల అబద్ధాలు, అసత్య ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. ‘తొక్కుకుంటూ వచ్చాను, పొలిమేరలు దాటనివ్వను, తెలంగాణలో తిరగనివ్వను’ అని మాట్లాడుతున్నారని.. ఒక సీఎం ఇలా వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకొని, అడ్డగోలుగా మాట్లాడుతున్న తీరును ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. రేవంత్ లాగా తాను మాటకారిని కాకపోవచ్చు కానీ.. మాటమీద నిలబడే వ్యక్తినని స్పష్టం చేశారు. తాను తెలంగాణ ప్రజలకు జవాబుదారీని తప్ప రేవంత్‌రెడ్డికి కాదని కిషన్‌రెడ్డి అన్నారు. సీనియర్ జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు చేద్దామని, తాను ఏ ప్రాజెక్టును అడ్డుకున్నానో రేవంత్ చెప్పాలని, ఆయన దగ్గరున్న సాక్ష్యాలను జర్నలిస్టులకు ఇవ్వాలని సూచించారు. వారు ఏ నివేదిక ఇచ్చినా తాను కట్టుబడి ఉంటానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే రాజీనామా చేసేందుకూ సిద్ధమేనన్నారు.

### మెట్రో ఫేజ్-2కు సూత్రప్రాయ ఆమోదం

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విషయంలో కేంద్ర మంత్రి ఖట్టర్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారని కిషన్‌రెడ్డి చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎందుకు గాలిమాటలు, చిల్లర మాటలు మాట్లాడుతున్నారని రేవంత్‌ను ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సంపూర్ణంగా సహకరిస్తుందని అన్నారు. మామునూరు విమానాశ్రయానికి త్వరలోనే ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తామని తెలిపారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో.. కర్ణాటక కుంపటి!

(మొదటి పేజీ తరువాయి)

సీఎం మార్పు ఆలోచన లేదు. అసలు పోటీలో కూడా అధిష్ఠానం వద్ద ఎవరూ లేరు. ఇక్కడ సణుక్కోవడం తప్ప.. ఢిల్లీ పెద్దల వద్ద ఈ విషయాన్ని ఎవరూ ప్రస్తావించే సాహసం చేయలేరు. కారణం సీఎం రేవంత్‌రెడ్డి అంతగా ఢిల్లీ పెద్దల వద్ద మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో చాలా చాలంగా పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణ మంత్రం ఇప్పుడు ముంచుకొస్తోంది. ఇవాళో, రేపో ఈ ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ వస్తుందనే ప్రచారం జోరుగా సాగుతుండటంతో రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయం కాస్తా ఢిల్లీకి చేరింది. మంత్రి పదవులను ఆశిస్తున్న సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు ఇతర హైకమాండ్ పెద్దలను కలుస్తూ లాబీయింగ్ ముమ్మరం చేశారు. ఈ రేసులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందరికంటే ముందు వరుసలో కనిపిస్తున్నారు. ఆయన స్వయంగా ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసి తన మంత్రి పదవి గురించి గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడే ఆయన కేబినెట్ బెర్త్ ఆశించినప్పటికీ, కొన్ని సమీకరణాల వల్ల దక్కలేదు. దీంతో ఈసారి ఎలాగైనా మంత్రివర్గంలో చోటు సంపాదించుకోవాలనే పట్టుదలతో రాజగోపాల్ రెడ్డి తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆయనతో పాటు రేసులో ఉన్న ఇతర సీనియర్ ప్రజాప్రతినిధులు కూడా ఢిల్లీ వేదికగా మంతనాలు సాగిస్తున్నారు.

### తేనెతుట్టెను కదిలించినట్లే..

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గాన్ని కదిలించడం అనేది తేనెతుట్టెను కదిలించడమేనని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కొందరిని తప్పించి కొత్తవారిని తీసుకోవడం లేదా ఖాళీలను భర్తీ చేయడం ఏమాత్రం సాదాసీదాగా సాగే ప్రక్రియ కాదు. సీనియార్టీ, సామాజిక సమీకరణాలు, ప్రాంతాల వారీగా బ్యాలెన్స్ చేయాల్సి రావడం పెద్ద సవాల్. ఒకరికి పదవి వస్తే మరొకరు తీవ్ర అసంతృప్తికి లోనయ్యే ప్రమాదం ఉంది. పార్టీని నమ్ముకుని ఉన్న అనేక మంది ఆశావహులు తమకు అన్యాయం జరిగితే బహిరంగంగానే రచ్చ చేసేందుకు, తిరుగుబావుటా ఎగురవేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో పార్టీ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రివర్గ విస్తరణ, పునర్వ్యవస్థీకరణ అంశం కత్తిమీద సాములా మారింది. మిగిలిన రెండేళ్ల కాల పరిమితిలో మంత్రివర్గంలో మార్పులు చేర్పులు చేస్తారా.. ఇలాగే కొనసాగిస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

# హెచ్1బీ ఫీజు రద్దు!

(మొదటి పేజీ తరువాయి)

నగరంలోని ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి లియో సోరోకిన్ తీర్పు వెలువరించారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వు జారీ చేశారు. “అమెరికా కాంగ్రెస్ అనుమతిలేకుండా ప్రభుత్వం ఇలా భారీ స్థాయిలో పన్నులను మోపేందుకు అధికారంలేదు. ఇమ్మిగ్రేషన్ విధానాలు, పన్నులపై నిర్ణయాలు తీసుకునే అధికారం అమెరికా కాంగ్రెస్‌కు మాత్రమే ఉంది. ఫీజు, పేమెంట్ అని చెబుతున్నప్పటికీ వీసా పిటిషన్‌దారులపై ట్రంప్ పన్ను భారం మోపారు” అని జడ్జి తన తీర్పులో పేర్కొన్నారు. అమెరికాలోని భారతీయ సంతతి సంఘాలు ఈ తీర్పును స్వాగతించాయి. ఉద్యోగ ఆధారిత వీసాల విషయంలో ఇది మెరుగైన నిర్ణయమని కొనియాడాయి. అమెరికన్ కంపెనీలు నిపుణులైన విదేశీయులను నియమించుకునేందుకు హెచ్1--బీ వీసా అవసరం. భారతీయ ఐటీ ఉద్యోగులతోపాటు వివిధ దేశాల నుంచి పరిశోధకులు, అత్యాధునిక టెక్నాలజీ రంగాల్లో పని చేసేవారు హెచ్1--బీ వీసా కోసం ప్రయత్నిస్తుంటారు. అయితే, డొనాల్డ్ ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత వీసా జారీ ప్రక్రియలో పలు మార్పులు చేయడమే కాకుండా ఒక్కో హెచ్1--బీ వీసా దరఖాస్తుకు లక్ష డాలర్ల ఫీజు విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై 20 రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తంచేస్తూ బోస్టన్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించగా జడ్జి దీనిపై విచారణ జరిపి భారీ ఫీజు సరికాదని తేల్చి చెప్పారు.

### ఇకపై మరిన్ని ఇబ్బందులు!

“హెచ్1--బీ వీసాతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపశమనం ఇచ్చిన తీర్పిది. అయితే ఈ విషయం ఇక్కడితో సమసిపోతుందా? అన్నది ప్రశ్నార్థకం” అని ఇండియాస్పోరా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ జోషీపుర వ్యాఖ్యానించారు. నిబంధనల పేరుతో అమెరికన్ ప్రభుత్వం హెచ్1--బీ వీసాదారులను ఇకపై కూడా ఇబ్బంది పెట్టే అవకాశాలు లేకపోలేదని హెచ్చరించారు. అమెరికా టెక్నాలజీ, ఆరోగ్య, తయారీ రంగాల పురోభివృద్ధికి అంతర్జాతీయ నిపుణులను ఆకర్షించాల్సిన అవసరం ఉందని ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్ చీఫ్ ఆఫ్ పాలసీ అండ్ స్ట్రాటజీ ఖండేరావ్ కాండ్ చెప్పారు. ఆర్థికపరమైన వాస్తవిక పరిస్థితులతోపాటు చట్టపరమైన అంశాలను పరిగణలోకి తీసుకున్న తరువాతే కీలకమైన విధానపర అంశాల్లో మార్పులు చేయాలన్న ప్రాథమిక విషయాన్ని ఈ తీర్పు స్పష్టం చేస్తోందని వివరించారు.

### ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేస్తాం

లక్ష డాలర్ల హెచ్1--బీ వీసా ఫీజును రద్దు చేస్తూ మసాచుసెట్స్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను అప్పీల్స్ కోర్టులో సవాలు చేయనున్నట్లు వైట్‌హౌస్ అధికార ప్రతినిధి ఒకరు సూచనప్రాయంగా తెలిపారు. హెచ్1--బీ వీసా పథకాన్ని దశాబ్దాలుగా దుర్?వినియోగం చేస్తున్నారని, దీన్ని అరికట్టడానికే అధ్యక్షుడు ట్రంప్ చర్యలు తీసుకున్నారని చెప్పారు. కొంతమంది రిపబ్లికన్ పార్టీ ప్రతినిధులు కూడా లక్ష డాలర్ల వీసా ఫీజును న్యాయస్థానం కొట్టివేయడాన్ని స్వాగతిస్తుండడం గమనార్హం. భారీ వీసా ఫీజు కారణంగా వైద్య సిబ్బందితోపాటు ఉపాధ్యాయులను అమెరికాకు రప్పించడం చాలా కష్టమైపోయిందని, ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన టీచర్లు లేకుండా పోతున్నారని అలాస్కా రిపబ్లికన్ సెనేటర్ లీజా ముర్కోస్కీ చెప్పారు. అమెరికా ఆరోగ్య రంగంలో ఇప్పటికే సిబ్బంది కొరత ఉండగా.. లక్ష డాలర్ల వీసా ఫీజు అదనపు భారం మోపిందని, కోర్టు తీర్పుతో భారీ ఊరట లభించినట్లేనని నార్త్ వర్జీనియా డెమోక్రాట్ ప్రతినిధి డాన్ బేయర్ హర్షం వ్యక్తంచేశారు. రిపబ్లికన్ ప్రతినిధి మైక్ లాలర్, జార్జియా డెమోక్రాట్ ప్రతినిధి సాన్‌ఫర్డ్ డి.బిషప్, కాలిఫోర్నియా, న్యూజెర్సీ అటార్నీ జనరళ్లు రాబ్ బోంటా, జెన్నిఫర్ డావెన్‌పోర్టు తదితరులు కోర్టు తీర్పును స్వాగతించారు.

### దేశానికి తీవ్ర హాని

హెచ్--1బీ వీసా ఫీజు విషయంలో మసాచుసెట్స్ ఫెడరల్ కోర్టు ఉత్తర్వును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుపట్టారు. అలాంటి చర్యలు దేశానికి తీవ్ర హాని కలిగిస్తాయని మంగళవారం ఆక్షేపించారు. “ఈ న్యాయమూర్తులు నిజంగా మాకు చాలా ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇది చాలా విపరీతమైన పరిస్థితి. వారు మా దేశానికి తీవ్రమైన హాని కలిగిస్తున్నారు”అంటూ ట్రంప్ విమర్శించారు.

# రేవంత్‌రెడ్డే గులాం

(మొదటి పేజీ తరువాయి)



అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు విమర్శించారు. మంగళవారం యాదగిరిగుట్ట సమీపంలోని సురేంద్రపురి ఆర్యవైశ్య సత్రంలో జరిగిన బీజేపీ యాదాద్రి జిల్లాస్థాయి ప్రశిక్షణ మహాబియాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నోరుందని బీజేపీ నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌పై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీలను అమలు చేయ కుండా గ్రామాల్లో తిరగలేరని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మూసీ ప్రక్షాళన రెండో ఏటీఎం అయితే పాలమూరు రంగారెడ్డి మొదటి ఏటీఎంగా మారిందన్నారు. తాము మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, ఈ ముసుగులో లక్షల కోట్ల అంచనాలతో అక్రమ కూల్చివేతలను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో లక్షల కోట్ల జాతీయ రహదారులు, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ములుగు సెంట్రల్ యూనివర్సిటీ, ఏయిమ్స్, వరంగల్ టెక్స్‌టైల్స్ పార్క్ కేంద్రం ఇచ్చినా కాంగ్రెస్‌కు కనపడటం లేద న్నారు. ఎంఎంటీఎస్‌కు కేంద్రమే నిధులు సమకూరుస్తుందని స్పష్టం చేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు భూసేకరణ చేయలేక, కేంద్రం పై నిందలు సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.2,500 కోట్లు కేటాయింపులు జరిపిందన్నారు. హైదరాబాద్ మెట్రోకు రూ.2 వేల కోట్లు రుణం మంజూరీ సైతం కేంద్రమే చేసిందన్నారు. మెట్రో విస్తరణకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనీస అవగాహన లేకపోవడం వల్లే ఈ ఏడాది ధాన్యం దిగుబడిని సరిగ్గా అంచనా వేయలేకపోయిందని, కేంద్రానికి సేకరణపై సరైన సమర్పించలేదని ధ్వజమెత్తారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతిపై చర్యలు తీసుకుంటామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు మాట తప్పుతోందని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కాపాడేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విచారణపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

# కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం

## సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో మహిళాశక్తి మహాసభ.. 533 బస్సులను ప్రారంభించిన సీఎం

హైదరాబాద్/సికింద్రాబాద్, జూన్ 9 : ఆడబిడ్డలను లక్ష్మీదేవితో కొలిచే సంస్కృతి మనది. భూమిని భూమాతగా, దేశాన్ని భరతమాతగా, రాష్ట్రాన్ని తెలంగాణ తల్లిగా భావిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థిక ప్రగతి ఆడబిడ్డల చేతిలోనే ఉందని, ఎవరెన్ని కుట్రలు చేసినా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని, అది నా బాధ్యత అని, స్వయం సహాయక సభ్యుల సంఖ్య కోటి మందికి చేరాలని పేర్కొన్నారు. మండల మహిళా సమాఖ్యలకు కేటాయించిన 553 బస్సులను మంగళవారం సికింద్రా బాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించి మాట్లాడారు. రూ.60 వేల కోట్ల రుణాలతో మహిళలను ఆర్థికంగా నిలబెడుతు న్నామని, వారు సంతోషం గా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని, వారికి ఏం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 553 మండల మహిళా సమాఖ్యలు రూ. 199.08 కోట్లతో 553 బస్సులను కొనుగోలు చేసి టీజీఎస్‌ఆర్టీసీకి లీజు కు ఇచ్చాయని వెల్లడించారు. ఒక్కో బస్సుకు నెల కు రూ.69,468 అద్దె లభిస్తుండగా, 553 బస్సుల ద్వారా మహిళా సమాఖ్యలకు నెలకు సుమారు రూ.3.84 కోట్ల ఆదా యం సమకూరుతోందని తెలిపారు. అద్దె రూపేణా ఇప్పటివరకు రూ. 20.34 కోట్ల కు పైగా మహిళా సమాఖ్యలకు అందినట్లు చెప్పారు. ఈ బస్సులు కేవలం రవాణా వాహనాలు కావని, తెలంగాణ మహిళల ఆర్థిక స్వావలంబనకు, ఆత్మవిశ్వాసానికి, యాజమాన్య హక్కులకు ప్రతీకలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సంక్షేమం నుంచి సంపద సృష్టి వైపు మహిళలను తీసుకువెళ్లే ఆర్థిక విప్లవానికి ఇవి చిహ్నాలుగా నిలుస్తాయని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ఇప్పటివరకు రూ.308 కోట్లకు పైగా మహిళా ప్రయాణాలు నమోదయ్యాయని, మహిళలు సుమారు రూ.10,696 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నారని వెల్లడించారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే కొందరు కడుపునిండా విషం నింపుకుని, కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు.

ఉచిత బస్సు రద్దు చేయాలని రోడ్డెక్కారు. అయినా వెనక్కి తగ్గకుండా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. ఉచిత బస్సులో వెళ్లి మా ఆడబిడ్డలు ఉన్నత చదువులు చదువుకుంటున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల యూనిఫామ్ కుట్టుపని మహిళా సంఘాలకు అప్పగించాం. మహిళలలకు పెట్రోల్‌బంక్‌లు నిర్వహించేలా ప్రోత్సహించాం. అదానీతో పోటీ పడేలా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నిర్వహించేలా ప్రోత్సహించాం.కార్పొరేట్ ఆఫీసులతో పోటీ పడేలా ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నాం. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు హైటెక్ సిటీలో 106 స్టాల్స్ ఏర్పాటు చేశాం. అమెజాన్ నుంచి ఫ్లిప్ జారీ వరకు ఆన్‌లైన్‌లో స్వయం సహాయక ఉత్పత్తులను అమ్ముకునే వెసులుబాటు కల్పించాం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వెల్లడించారు.

### 8వేల మహిళా శక్తి భవనాల నిర్మాణం

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా స్థాయిలో కార్పొరేట్ కార్యాలయాలకు సమానమైన సౌకర్యాలతో ఈ భవనాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మహిళలు పండించిన పంటలు ఇతర ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లకు చేర్చే లక్ష్యంతో 106 వాణిజ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ వ్యవస్థలు, గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో మహిళా సంఘాలు మరింత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మహిళల పేరునే గృహాలు, ఇతర ఆస్తుల నమోదు జరుగుతున్నదని పేర్కొంటూ మహిళల ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, కుటుంబ స్థిరత్వానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. భవిష్యత్‌లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. నారాయణపేట జిల్లాకు చెందిన ఒక మహిళ స్వయం సహాయక సంఘం ద్వారా ఎదిగి పెట్రోల్ బంక్ యజమానిగా నిలిచిన ఉదాహరణను ప్రస్తావించిన ముఖ్యమంత్రి, వేలాది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని ఆయన సూచించారు.

### మీ ఆశీర్వాదంతో ప్రభుత్వాన్ని నడిపిస్తాం

2034 వరకు మీ ఆశీర్వాదంతో ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తాం.. వెయ్యి కాదు 3 వేల బస్సులకు యజమానులను చేస్తాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.4 వేల కోట్లు సున్నా వడ్డీని ఎగొట్టి పోయిందని, ఆడబిడ్డలతో పెట్టుకున్న వారెవరైనా అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. మహిళలు పెట్టిన వాతలకు అధికారం దిగిపోయి కొందరు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు.

చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం మన కీర్తిని ప్రపంచానికి చాటారు.

# రాజధానిలో వర్షబీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

నాటి ఓ కమాన్ స్వల్పంగా కూలింది. అంబర్‌పేట్, ముషీరాబాద్, తదితర ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, నల్గొండ, సూర్యాపేట, నిర్మల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిశాయి.

### రహదారులపై నరకం..

వాన సరిగ్గా సాయంత్రం మొదలైంది. ఆఫీసులు ముగిసే సమయానికి కుండపోతగా కురిసింది. కార్యాలయాల నుంచి ఇళ్లకు బయల్దేరిన ఉద్యోగులతో రోడ్లు కిక్కిరిసిపోయాయి. ప్రధాన రహదారులపై వరద ప్రవహిస్తుండటంతో.. వాహనదారులు ఎక్కడికక్కడ నిలిచిపోయారు. మూడు కార్పొరేషన్ల, పోలీస్ కమిషనరేట్ల అధికారులు, హైడ్రా సిబ్బంది రహదారులపై వరదనీటిని దారి మళ్లించేందుకు ప్రయత్నించినప్పటికీ.. ఫలితం కనిపించలేదు. గచ్చిబౌలి-కొండాపూర్ మార్గం, జూబ్లీహిల్స్ రోడ్డు నం.45-మైండ్‌స్పేస్ రహదారుల్లో తీవ్ర ప్రభావం కనిపించింది. ఐటీ కారిడార్‌లోని అన్ని రహదారులపైనా ఇదే పరిస్థితి. ర్యాపిడో, ఇతరత్రా ఆన్‌లైన్ వాహన బుకింగ్‌లు పని చేయక జనాలు ఇబ్బంది పడ్డారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి సైబర్‌టవర్స్ వరకు రాకపోకలు నిలిచిపోయాయి. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు 6 ఫేజ్ ప్రధాన రహదారిపై నడుములోతు నీరు నిలవడంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. మణికొండలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నెక్నాంపూర్ డివిజన్‌లోని కొన్ని ఇళ్లలోకి నీరు చేరింది. హుస్సేన్‌సాగర్ ట్యాంక్‌బండ్, ఆర్టీసీ క్రాస్‌రోడ్డు స్టీలు బ్రిడ్జిపైనా వరద ప్రవాహంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎప్పటిలాగే మలక్‌పేట ఆర్‌యూబీ వద్ద వరద నీరు భారీ స్థాయిలో నిలిచింది. మురుగునీటి పైపులైన్లు, వరద నాలాలు పొంగిపొర్లడంతో మలక్‌పేట్ మెట్రోస్టేషన్ కిందనున్న రోడ్డు చెరువులా మారింది. చురుగ్గా రుతుపవనాలు..: నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. కర్ణాటక పరిసరాల్లో ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు పేర్కొంది. బుధవారం వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని



# దివ్యాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్ అందజేత

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు కృతజ్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 09**



పలువురు దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పందించి సమస్యకు పరిష్కారం చూపారు. ముస్తాబాద్ మండలం గూడెంకు చెందిన చింతకింది లస్మయ్య, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన ముద్రకోల దీన దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తక్షణమే స్పందించి చింతకింది లస్మయ్య కు మాన్యువల్ ట్రై సైకిల్, ముద్రకోల దీనకు వీల్ చైర్ అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారికి వెంటనే మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో స్పందించి మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆదివాసి రంగయ్య చెరువు గోవిందాపురం సొసైటీ

**నర్సంపేట జూన్ 9 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గ్రామం గోవిందాపురం మండలం నల్లవెల్లి జిల్లా వరంగల్ నూతన ఆదివాసీ రంగా చెరువు గోవిందపురం సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు మృగశిర కార్తె కావున ప్రారంభించడం జరిగింది ఈ నూతన ఆదివాసి రంగయ్య చెరువు సొసైటీ గోవిందపురం నూతన అధ్యక్షులు కుంజ నారాయణ ప్రధాన కార్యదర్శి గట్టి దశరథం కోశాధికారి జబ్బ సురేందర్ ఉపాధ్యక్షులు గట్టి వెంకన్న సహాయ కార్యదర్శి కల్తి మాణిక్యం ముఖ్య సలహాదారులు ఎలిగేటి భాస్కర్ కొలిపాక వెంకన్న గట్టి నర్సయ్య కమిటీ సభ్యులతో ముఖ్య అతిథులుగా మండల రెవెన్యూ ఆఫీసర్ సుదర్శన్ గారు బీట్ ఆఫీసర్ కిరణ్ గోవిందపురం సర్పంచి పాండ్యా కవిత ఉపసర్పంచ్ కోటేం సుశీల సమ్మయ్య గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు మెంబర్లు గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో చెరువుని ప్రారంభించి నూతన సొసైటీ సభ్యులకు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఊరు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ అలవెన్సులు తీసుకుంటూ రాక పోకలు సాగించటం ఏమిటి...?

- సమయపాలన పాటించాలి
- స్థానిక నివాసం ఉండేలా చర్యలు గైకొనాలి

**(పగడాల రామారావు. ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 9**

గార్ల.. మండల పరిధిలో పనిచేస్తున్న సమస్త శాఖల ఉద్యోగులు ఏజెన్సీ ఏరియాలో స్థానిక నివాసముల ప్రజలకు అందుబాటులో ఉండని ఉద్యోగస్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలు, ప్రజాతంత్ర వాదులు కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తూ.. ఆ ప్రజలకు సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ఏజెన్సీ అలవెన్సను ప్రభుత్వం మంజూరు చేస్తున్నది. కానీ మండలంలో 10 శాతం తప్ప 90 శాతం మంది ఉద్యోగులు దూర ప్రాంతాల నుంచి బస్సుల ద్వారా రైళ్ల ద్వారా రాకపోకలు నిర్వహిస్తూ ఏజెన్సీ నిబంధనలకు తూర్పు పొడుస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రయాణములో ట్రైన్స్ లేట్ అయిన, బస్సులు లేట్ అయిన కాలయాపనతో ఆయా శాఖలు కొనసాగుతున్నాయి. వైద్య ఆరోగ్య జిల్లా శాఖ ఎన్నో పర్యాయాలు మండల వైద్య ఆరోగ్య సిబ్బందికి స్థానిక నివాసం ఉండి సకాలంలో విధులు నిర్వర్తించాలని చెప్పినా, సిబ్బంది పెడచెవిన పడుతూ ఏమి చేయలేరులే అన్నట్లుగా కొనసాగుతున్నారు. ఏజెన్సీ అలవెన్సులు తీసుకుంటూ, స్థానిక నివాసం ఉండకుండా దూర ప్రాంతాల నుంచి రాకపోకలు నిర్వహిస్తున్న మండల ఉద్యోగులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జనాలు కోరుతున్నారు. జిల్లా యంత్రాంగం స్థానిక నివాసం ఉండని సిబ్బందిపై కొరడా జులిపించాలని ఏజెన్సీ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



# పేదింటి ఆడపిల్ల పెళ్లికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన నాళ్ళం విజయ్ కుమార్

**నర్సంపేట, జూన్ 09 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

నర్సంపేట పట్టణం వల్లబ్ నగర్ కి చెందిన మహమ్మద్ యాకుబ్ పాషా హాజిర కుమార్తె వివాహనికి 2,00,000 రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం విజయ్ కుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో నాళ్ళం రవి కిషన్ గారు, చెపూరి నాగరాజు గారు, గోనెల కర్నాకర్ గారు, షేక్ హుస్సేన్ గారు, ముత్యాల రమేష్ గారు, దూదిమెట్ల కుమార్ గారు, దూదిమెట్ల నాగరాజు గారు, విద్యమారి రాజు, షేక్ బబ్లు-షరీఫ్, దూదిమెట్ల దిలీప్ పాల్గొన్నారు.

# గడువులోపు ప్రతి కేసు పూర్తి చేయాలి

- నేర నియంత్రణలో సాంకేతికత కీలకం
- సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య అమలును వేగవంతం చేయాలి
- సీపీ అంబర్ కిషోర్ ఝా

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 9:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదయ్యే ప్రతి కేసును నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి, నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. నేర నియంత్రణలో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య వ్యవస్థల అమలును వేగవంతం చేయాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మే నెల నేర సమీక్షా సమావేశం మంగళవారం సీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరుపై సమగ్ర సమీక్ష చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించిన సీపీ, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దర్యాప్తులో ఎలాంటి రాజీ లేకుండా పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. మహిళల కేసుల్లో జాప్యం వద్దు: మహిళలకు సంబంధించిన తీవ్రమైన కేసుల్లో నిందితుల అరెస్టులను ఆలస్యం చేయరాదని, గ్రేవ్ కేసులు, ఎన్‌డీపీఎస్ కేసులను డీసీపీలు, ఏసీపీలు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహించాలని, చిన్నచిన్న నేరాలపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి:పోలీస్ స్టేషన్‌కు ఎవరినీ అనవసరంగా పిలవరాదని, అరెస్టుల విషయంలో ఎస్ఓపీని తప్పనిసరిగా పాటించాలని సీపీ సూచించారు. పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని, విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని హెచ్చరించారు. ప్రతి ఎస్‌హెచ్ఓ, సీఐ స్థానిక ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. వర్షాకాలంపై అప్రమత్తత: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలు, వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాద సమయాల్లో రక్షణ చర్యలపై తరచూ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహిస్తూ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీసు వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, తాళ్లు, కోన్స్, క్రైమ్ ప్రొటెక్షన్ రిబ్బన్, రైట్ గేర్ కిట్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. సీసీటీఎన్ఎస్ 2.0 వినియోగం పెంచాలి: సీసీటీఎన్ఎస్ సిబ్బందితో మాట్లాడుతూ నేరాల దర్యాప్తు, నేరస్థుల గుర్తింపు, కేసుల నిర్వహణలో పారదర్శకత, వేగాన్ని పెంపొందించేందుకు సీసీటీఎన్ఎస్ 2.0 మరియు ఈ-సాక్ష్య వ్యవస్థలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నేరాలు, నేరస్థుల వివరాలను వేగంగా నమోదు చేయడం, దర్యాప్తు ప్రక్రియను డిజిటలైజ్ చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. -సాక్ష్య వ్యవస్థ ద్వారా డిజిటల్ ఆధారాలను సేకరించడం, భద్రపరచడం, కోర్టుల్లో సమర్పించే విధానాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్‌లు, నేర వివరాలు, సీడీ పార్ట్స్, అరెస్టు వివరాలు, చార్జ్‌షీట్లు తదితర సమాచారాన్ని నిర్ణీత సమయంలో సిస్టమ్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఉత్తమ పనితీరుకు ప్రోత్సాహకాలు: సీసీటీఎన్ఎస్‌లో డేటా అప్లోడ్ పెండింగ్ లేకుండా సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి రివార్డులు అందజేస్తామని సీపీ ప్రకటించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్తో పాటు సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.



# వేములవాడలో గుంతల రోడ్లు పూడ్చివేత తదితర పనులు ప్రారంభం

**వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజ.**

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 09**

రాజన్న క్షేత్రమైన వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పట్టణ సుందరీకరణలో భాగంగా రహదారుల మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టింది. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన రహదారుల ఆధునీకరణపై మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించారు. ?ఇందులో భాగంగా పట్టణంలోని శివ వైన్స్, విశాల షాపింగ్ మాల్ ముఖద్వారం నుంచి సుభాష్ నగర్ రెండవ బైపాస్ రోడ్డు వరకు పూర్తిగా గుంతలమయంగా మారిన రహదారి పునరుద్ధరణ పనులను వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మంగళవారం పరిశీలించారు. స్థానిక మున్సిపల్ కమిషనర్, నాయకులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, తక్షణమే గుంతలను పూడ్చివేసి ప్రజలకు సౌకర్యవంతమైన తాత్కాలిక రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ?రాబోయే కొద్ది రోజుల్లోనే ఇదే రహదారిపై శాశ్వత ప్రాతిపదికన తారు రోడ్డు (బీటీ రోడ్డు) నిర్మాణ పనులను పూర్తి చేస్తామని చైర్మన్ వెల్లడించారు. స్థానిక ప్రజల రవాణా అవసరాలతో పాటు, రాజన్న దర్శనార్థం వచ్చే భక్తులు, విఐపి దర్శనాలకు వచ్చే ప్రముఖులు అత్యధికంగా ఈ మార్గం గుండానే ప్రయాణిస్తారని, అందుకే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేయించారని తెలిపారు. మున్సిపల్ యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని, సుందరీకరణ పనులకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీతో కేసులను పరిష్కరించుకోండి:

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 9.**



జూన్ 20, 2026న నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ నిర్వహణకు సంబంధించిన కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు తదితర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. "రాజీ మార్గమే రాజమార్గం" అనే భావనతో న్యాయ వ్యవస్థ కల్పించిన ఈ అవకాశాన్న సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది మరియు ఇతర అధికారులు రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు. తమ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన డి టి ఓ

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 9.**

జగిత్యాల జిల్లా రవాణ శాఖాధికారి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందాని మహమ్మద్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమర్థ వంతంగా సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.



## మంత్రి పొంగులేటి చేతుల మీదుగా

# నృత్య పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**జూన్ 14న ఇల్లందులో తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు**

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 09**




ఇల్లందు :కీర్తిశేషులు బాల, సాయి జ్ఞాపకార్థం వెంకట్ డ్యాన్స్ అకాడమీ (వీడీఏ), వీబీసీసీ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14న ఇల్లందులోని సీఈఆర్ క్లబ్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కళలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రతిభావంతులైన కళాకారులకు ఇటువంటి పోటీలు తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు కడారి వెంకటేష్ మాట్లాడుతూ జూన్ 14న ఉదయం 9 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్ విభాగాల్లో జూనియర్, సీనియర్ కేటగిరీలతో పాటు సోలో, డ్యూయెట్ ప్రదర్శనలకు అవకాశం కల్పించినట్లువెల్లడించారు. ప్రతి విభాగంలో కనీసం 10 ఎంట్రీలు నమోదైతేనే బహుమతులు ప్రదానం చేస్తామని, విజేతల ఎంపికలో న్యాయనిర్ణేతల నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రంతో పాటు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు, విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల నృత్య కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ డాన్స్ మాస్టర్లు శేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 9**



ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో రాంనగర్ ప్రాంతంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల లో భాగంగా బెల్లంపల్లిలో చేపట్టిన పాఠశాల పనులను పరిశీలించారు. కన్నేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న భోజనశాల, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 8**

ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర గోదావరిలో ముగ్గురు యువకుల గల్లంతు

## బాసర అమ్మవారి దర్శనానికి వచ్చిన ఒకే కుటుంబానికి ముగ్గురు యువకులు జల క్రీడలాడుతూ గల్లంతయ్యారు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 09**



నిర్మల్ జిల్లా లోని బాసర అమ్మవారి దర్శనానికి వచ్చిన కుటుంబానికి చెందిన యువకులు మంగళ వారం గోదావరిలో జలక్రీ డలాడుతూ గల్లం తయ్యారు. స్థాని కులు పోలీసుల సమా చారం మేరకు అమ్మవారి దర్శనార్థం రాష్ట్ర రాజధానిలోని కాచిగూడ చప్పల బజార్ కు చెందిన కుటుంబ సభ్యులు చంద్రశేఖర్ (38), రామచందర్(36), మల్లేష్ కుమార్ (31) అనే యువకులు పుణ్య స్నానాల నిమిత్తం గోదావరిలో స్నానమాచరిస్తున్నారు. ఈ క్రమంలోనే మొదటి ఘాట్ వద్ద ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. గోదావరిలో గల్లంతైన వారి ఆచూకి కోసం పోలీసులు గాలిస్తున్నారు. భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఘటనను పర్యవేక్షిస్తున్నారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.




# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

## మండల విద్యాశాఖ అధికారి .మానుపాటి పాపమ్మ

**చెన్నారావుపేట, జూన్ 09 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

ఈరోజు చెన్నరావుపేట మండల కేంద్రంలో హైస్కూల్ చెన్నరావుపేట పాఠశాల ఉపాధ్యాయ బృందం తో బడిబాట కార్యక్రమం ను నిర్వహించడంజరిగింది.అలాగే మండలం లోని నెంబర్ వన్ కాలనీ,కోపాకుల చెరువు దగ్గర ఉపాధి హామీ పని కి వెళ్లిన గ్రామస్థులు దగ్గర బడిబాట కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోఎం.ఈ.ఓ.పాపమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అత్యధిక సంఖ్యలో చేర్పించాలని అలాగే ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు,మధ్యాహ్న భోజనం,నోట్ బుక్స్ ,రెండు జతల దుస్తులు , రాగి జావా తదితర అన్నియు విద్యార్థులకు ఉచితంగా అందించడంజరుగుతుంది.కావున గ్రామస్థులుతల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు వేముల కిషోర్,ఉమాదేవి ఆఫీసు సిబ్బంది గుళ్ళపెల్లి రాజశేఖర్,సీఆర్పీ సంపత్,మెసెంజర్ యాదగిరి మరియు అంగన్వాడి టీచర్ విజయ, గ్రామస్థులు వీరమల్ల సుదర్శన్ రెడ్డి, చెవ్వ సంపత్,బండారి సత్యం,సరోజ కవిత యాకమ్మ,మల్లమ్మ,అరుణ,శ్రీదేవి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ కవిత తదితరులు పాల్గొన్నారు.



# దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**(వినోద్ , ప్రజా తీర్పు మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ) జూన్ 9**

మంగళవారం మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. మల్కాజ్‌గిరి డివిజన్ శివపురి కాలనీలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధి నుండి మినహాయించి చారిటబుల్ ట్రస్ట్ కింద పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఓల్డ్ మల్కాజ్‌గిరిలోని శ్రీ విష్ణు దేవాలయానికి చెందిన స్థలంలో మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ అంశాలపై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా అధికారులకు సూచనలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, వెంకన్న, నవీన్. శివా పూరి కాలనీ వాసులు మూర్తి రామశర్మ, మల్లికార్జున్, సుబ్రహ్మణ్యం, మోహన్‌రెడ్డి, రామకృష్ణ, నాగరాజు. మునూర్ కాపు సంఘం నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 09**

జగిత్యాల జిల్లా పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అధ్యక్షతన పాలకవర్గ మంగళవారం రోజున సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి మార్కెట్లోని గోదాం వరకు అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం చేయడానికి పాలకవర్గం తీర్మానం చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో రోడ్డు నిర్మాణం చేయడానికి నిధులు మంజూరు చేపిస్తామని చైర్మన్ రాములు గౌడ్ వివరించారు అలాగే ఈ రబీ సీజన్లో నేటితో వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయినట్టు వివరించారు ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు శాస్త్రవేత్తలు సూచించిన విధంగా పంటలు వేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి స్థానిక సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి డైరెక్టర్లు చెట్ల కిషన్ చాట్ల విజయభాస్కర్ లింగంపల్లి మహేష్ దేశెట్టి లక్ష్మీరాజ్యం మేకల మల్లయ్య శ్రీరామ్ అంజయ్య బాలసాని శ్రీనివాస్ మన్నే గంగరాజు తౌట్ లావణ్య గంగాధర్ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసిన సామాజిక పర్యావరణ వేత్త కోల రవీందర్ ముదిరాజ్

**సూరారం, జూన్ 9 (ప్రజా తీర్పు)**

కుత్బుల్లాపూర్ నియోజవర్గం చెందిన కోలా రవీందర్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఒకటి శ్రీ హరి మర్యాదపూర్వక కలిశారు ఈ సందర్భంగా ఈతను పాఠ్యాంశంలో చేరుస్తామని ప్రకటన చేసినందుకు,మంత్రి ని కర్రతో చేసిన చేప బొమ్మను ఇస్తూశాలువాతో సన్మానించడం జరిగింది, నా పోరాటం పాఠ్యాంశంలో చేర్చాలని 25 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాలకు విన్నవించినాను,అతను స్పందిస్తూ ఇది తప్పనిసరిగా క్యాబినెట్ మీటింగ్ లో పెట్టి ముఖ్యమంత్రితో చర్చించి పాఠ్యఅంశంలో చేర్చే విధంగా చేస్తానని,ఆ వెంటనే సంబంధిత అధికారులకు క్రీడా శాఖ వారికి, విద్యాశాఖ వారికి,ఫోనులో మాట్లాడి ఈ ఒక సబ్జెక్టును జరగబోయే క్యాబినెట్ మీటింగ్ లో అందివ్వాలని,సంబంధిత అధికారులకు,ఆర్డర్ ఇవ్వడం జరిగింది,పాఠ్య అంశంలో చేర్చడానికిహామీ ఇస్తున్నాను మొన్ననే మా నియోజకవర్గంలోని నలుగురు పిల్లలు ఈత,రాక,సాధన అని తెలియక,చనిపోవడం జరిగింది, తమరు, రవీందర్ ముదిరాజ్ చేస్తున్నటువంటి ఈ యొక్క పోరాటాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను తమరు, సేకరిస్తున్నటువంటి ఈ యొక్క డాటాను నేను, చూసి అభినందిస్తున్నాను అని నన్ను షాలువతో సన్మానించారు,నీవద్ద ఇంకేదైనా సమాచారం, ఉంటే నాకు అందించవలసిందిగా తెలియజేయడం జరిగింది, యొక్క కార్యక్రమంలో బాచుపల్లి మాజీ కార్పొరేటర్,సర్పంచ్ ఆగం పాండు, రాబోలు,జితేందర్, రాజేష్ మొదలగువారు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల) ప్రతినిధి జూన్ 9**

బయ్యారం. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య స్థానిక సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ల సహకారంతో మంగళవారం. మహబూబాబాద్ జిల్లా స్థానికమండల పరిధి కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామం రామన్నపేట గ్రామానికి చెందిన సురభాక లింగరాజు గారికి 60000 వేల రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కును అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కాచనపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్షిక రాజు ఎస్.కె యూసఫ్ మాట్లాడుతూ ఆర్థిక పరమైన ఇబ్బందులతో గురవుతున్న ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పర్షిక రాజు ,యూసఫ్ , అల్లేం రామ్ ,పర్షిక రామ్, పంజాల రాజేష్ , మెస్సు భద్రయ్య, కోడెం కన్నయ్య సురబాక జగ్గన్న బిజ్జా నరేష్ తాటి కృష్ణ గ్రామ పెద్దలు ముఖ్య నాయకులు ఎమ్మెల్యే గారికి కాంగ్రెస్ ప్రభుత్వనికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియ ఎప్పుడు?

- ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న

**హుస్నాబాద్ జూన్ 09 ప్రజా తీర్పు**

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియ ఎప్పుడు అని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న అన్నారు. ఈ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని కోరుతూ హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో ఉద్యోగులతో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల్లో నెలకొన్న గందరగోళాన్ని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపి మల్లేష్, సీపీఐ కోహెడ మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులను తల్లిదండ్రులే మార్చాలి

- లేకుంటే వారు సమాజానికి చేటుగా మారుతారు
- 15 వార్డు సభ లో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పం మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 9**




యువకులు, విద్యార్థులను వారి తల్లి దండ్రులు మార్చుకుంటే సమాజానికి చేటుగా తయారవుతారని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని 15 వ వార్డు టేకులబస్తి లోని కే పీ ఆర్ కన్వెన్షన్ హాలు లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ నిర్వహించిన వార్డు సభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సభకు వార్డు కౌన్సిలర్ చింతల వసంత అధ్యక్షత వహించారు. తల్లిదండ్రులు వారి కూతుర్ల పై సారిస్తున్న దృష్టి ని మగ పిల్లలపై సరైన దృష్టి సారిస్తే వారు గొప్ప ప్రయోజకులు అవుతారని ఏసీపీ తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల తగుదృష్టి సాధించకపోవడంతోనే వారు నేడు గంజాయి ముత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని ఎక్కువగా బెల్లంపల్లి పట్టణంలో గంజాయి స్మోకర్స్ గా యువత ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రజల సహకారంతో గంజాయి నిర్మూలనకు పటిష్టవంతంగా కృషి చేస్తున్నట్లు సీఐ తెలిపారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో 15వ వార్డులో వార్డు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మున్సిపల్ చైర్ పర్సన్ దావస్వాతి ల సహకారంతో కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ వసంత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ సీ బీ సీ ఐ డీ అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్ మాట్లాడుతూ తమ కుటుంబం క్రీడల అభివృద్ధికి క్రీడాకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. పట్టణంలో ప్రారంభ రోజుల్లో జాతీయస్థాయి క్రీడ పోటీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. యువత పెడత్రో వ పట్టకుండా క్రీడలవారి దృష్టిని వైపు దృష్టిని మళ్లించేందుకు ప్రత్యేకంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రవికుమార్,తెలిపారు. రానున్న రోజుల్లో బెల్లంపల్లి లోజాతీయ స్థాయి క్రీడల నిర్వహణకు ప్రణాళిక లు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ వార్డు సభలో అంగన్వాడీ టీచర్ ఆడెపు పద్మ, మున్సిపల్ వార్డు ఆఫీసర్ లు అశోక్,రాజేందర్,కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి కన్నూరి వెంకటేశ్వర్లు, టీ పీ సీసీ మీడియా సెల్ జిల్లా కోఆర్డినేటర్ దెవసాని ఆనంద్,ఆర్పీ శ్రీలత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నూరి రాజలింగు, కె రాజరత్నం, చింతల బాలరాజు,యూత్ నాయకులు బొల్లి వంశీ, చింతల లోకేశ్వర్, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందాలి

- విద్యార్థులందరికీ నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 09(ప్రజాతీర్పు )**



ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంతోపాటు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.పాఠశాలలు త్వరలో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించే విధంగా విద్యాబోధన సాగాలని సూచించారు. ఇప్పటికే మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ దాదాపు పూర్తయిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలను మరింతమెరుగుపర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాలలు, వసతి గృహాలు, వంటశాలలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్నందున, వసతి గృహాల్లో నిల్వ ఉన్న ఆహార పదార్థాల గడువు తేదీలను పరిశీలించి, నాసిరకం లేదా గడువు ముగిసిన సరుకులు వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన భోజనాన్ని అందించడంలో మెస్ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ భోజన ప్రమాణాలు, ఆహార పదార్థాల నాణ్యతను మెస్ కమిటీ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. స్టోర్ రూమ్‌లలో కూరగాయలు, ఇతర వస్తువులను సక్రమంగా భద్రపరచాలని తెలిపారు.వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని, తప్పనిసరిగా మాస్కులు, ఏప్రాన్‌లు, తల టోపీలు ధరించాలని ఆదేశించారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంతో పాటు వంటశాలల్లో మిగిలిన ఆహారం, చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు వసతి గృహాల్లో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, ఎంఈఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు నాణ్యమైన విత్తనాలనే అందించాలి

- ఎరువులు, విత్తనాలపై అధిక ధరలు వసూలు చేయరాదు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 09(ప్రజాతీర్పు )**

రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం సోన్ మండల కేంద్రంలోని బాలకిషన్ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని ఎరువులు విత్తనాల స్టాక్, క్రయ విక్రయాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. రిజిస్టర్ లలోని వివరాలను ఆన్లైన్ వివరాలతో సరిపోల్చారు. క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులన్నీ పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో తేడాలు ఉండరాదన్నారు. పలు కంపెనీల విత్తనాల లేబుళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలను అమ్మరాదని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని అన్నారు. రైతుల నుంచి విత్తనాలు, ఎరువులకు నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదని చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఎరువులు విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా, నకిలీవి అమ్మినా, అధిక ధరకు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతకుముందు డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందివ్వాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, తహసిల్దార్ సంతోష్, వ్యవసాయ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 9.**



వర్షాకాలం నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు.వర్షాకాలంలో నీటి నిల్వల కారణంగా దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు ముందస్తుగా ఆయిల్ బాల్స్, ఫాగింగ్, యాంటీ లార్వ స్ప్రేలు నిర్వహించాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా భారీ వర్షాలు కురిసే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అవసరమైన పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. పునరావాస కేంద్రాలుగా ఫంక్షన్ హాల్స్, పాఠశాల భవనాలు తదితర సౌకర్యవంతమైన ప్రదేశాలను గుర్తించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. వర్షాకాలంలో నదులు, కాలువలు, చెరువులు, కుంటల సమీప ప్రాంతాల్లో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా ఉండేందుకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## నాగుర్లపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం:

**నర్సంపేట, జూన్ 09 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నాగుర్లపల్లి గ్రామంలో మంగళ వారం ఉచిత పశువైద్య మరియు గొంతువాపు (దొబ్బ రోగం) నివారణ టీకాల పంపిణీ శిబిరం నిర్వహించబడింది. నర్సంపేట మండలం ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్ మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్యంపైనే రైతుల ఆర్థిక భద్రత ఆధారపడి ఉంటుందని, ఇలాంటి ఉచిత శిబిరాలను నాగుర్లపల్లి గ్రామ రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. ఆర్. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభంలో పశువులకు గొంతువాపు (దొబ్బ రోగం) సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా పశువులను ఈ వ్యాధి బారి నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. శిబిరంలో భాగంగా గ్రామంలోని ఆవులు, గేదెలకు ఉచితంగా టీకాలు వేయడంతో పాటు, జ్వరం, మేత తినకపోవడం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి సమస్యలతో బాధపడుతున్న పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ రైతులు, పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ పశువులకు టీకాలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బిర్సాముండా 126వ వర్ధంతి

- అణిచివేతపై తిరుగుబాటు చేసిన గొప్ప వీరుడు. బిర్సముండా
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు ) జూన్ 09**

మండలం వీరాపురం గ్రామంలో బిర్సముండా 126వ వర్ధంతి వీరాపురం గ్రామకమిటీఆధ్వర్యంలోకామ్రేడ్.కల్తీవెంకన్న . అధ్యక్షతన!నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు. ఏ ఐ యు కె ఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న .మండల కార్యదర్శి పూనెం కుమార్. డివిజన్ నాయకులు ఆవుల కిరణ్. శ్రీరామ్ కోటయ్య. యదలపలిసావిత్రి. బండారి సత్యం. జూకంటి గాంధీ. లు మాట్లాడుతూ ఝార్ఖండ్ ప్రాంతంలోని ఉలిహాటు గ్రామంలో 1875 నవంబర్ 15న జన్మించిన బిర్సా ముండా వేరే గ్రామంలోని జర్మన్ మిషన్ స్కూల్లో చేరిన ఆయన పలు దేశాల చరిత్రను చదివి బ్రిటీష్ పాలకుల అణిచివేత దోపిడి గురించి తెలుసుకున్నారు బడి నుంచి బయటికి వచ్చి 1894లో ఆంగ్లేయుల దోపిడిదారులకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారు ముండా ఉలుగులాన్ గా అదెంతో ప్రసిద్ధి చెందింది .తన ప్రజలకు బిర్స మత నాయకుడు కూడా అయ్యారు ఆ క్రమంలోనే 1899లో ఆయన సాయుధ పోరాట పందాలు ఎంచుకొని అనుచరులతో కలిసి టాణాలను భూస్వాముల ఇళ్లను ఆంగ్లేయుల ఆస్తులను ధ్వంసం చేశారు బ్రిటీష్ పాలకులకు సింహ స్వప్నం మయ్యారు ఆ క్రమంలో బిర్సముండాను పోలీసులు అరెస్టు చేయగా 1990 జూన్ 9న రాంచీజైల్లోనే తుది శ్వాస విడిచారాయన బ్రిటీష్ వారి విష ప్రయోగం వల్లే బిర్సా చనిపోయరని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు వాంకుడోతు శంకర్. బుర్ర లక్ష్మయ్య. మోడం రాంబాబు. బానోతు లస్కర్. చాట్ల వెంకన్న. ఇస్లావత్ కోటేష్. కోరం ముత్తక్క. సువర్ణపాక ధర్మయ్య. ఏలుగు శాంతారావు పాల్గొన్నారు.

## సూర్యాపేట డివిజన్ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్పీ నరసింహ

**(ఆనంతుల శ్రీనివాస్ గౌడ్ ప్రజాతీర్పు ప్రతినిధి సూర్యాపేట) జూన్ 09**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతినగర్ వద్ద గల సూర్యాపేట డివిజన్ డిఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఈరోజు సందర్శించారు. సంబంధిత పోలీస్ అధికారులతో కలిసి కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను నిశితంగా పరిశీలన చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షించాలని డిఎస్పీకి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మరియు కార్యాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయండి.ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పుఇల్లందు) జూన్ 09**

ఇల్లందు :మంగళవారం స్థానిక ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు సాయంత్రం ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఇల్లందు కోర్టు పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ. లతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి జడ్జి స్వరూప కాటం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ ఈనెల 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా అందరూ ఎస్. హెచ్. ఓ. లు బాధ్యతగా సహకరించి రాజి పడదగిన కేసులను ఇరువర్గాల సమన్వయ పరిచి, ఆయా స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించి, పెద్ద మొత్తంలో కేసులు రాజీ పడే విధంగా కృషి చేసి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు, కోర్టు సూపర్డెంట్ రామకృష్ణ, ఇల్లందు కోర్టు పరిధిలోగల పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ. లు కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## అవకాశం ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక పాఠశాల మంజూరు చేయాలి

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 9:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు కార్యక్రమంలో వేములవాడ అర్బన్, రూరల్ మండలాలకు ఒక్క పాఠశాల కూడా మంజూరు కాకపోవడం పట్ల టీపీటీఎఫ్ వేములవాడ మండల శాఖలు ఆందోళన వ్యక్తం చేశాయి. అవకాశం ఉన్న ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక పాఠశాలను మంజూరు చేయాలని కోరుతూ మండల విద్యాధికారి ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలంటే పూర్వ ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల మరమ్మతులు, విద్యుత్ సదుపాయం తదితర మౌలిక వసతులను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బొజ్జ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా కార్యదర్శి రామచంద్రం, రూరల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దూస సంతోష్, రవి, లక్ష్మీనారాయణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన కెక్కెర్ల రాజయ్య కుటుంబం

**రామగిరి, జూన్-09(ప్రజాతీర్పు)**



రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన కెక్కెర్ల రాజయ్య మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు గొప్ప మానవతా నిర్ణయం తీసుకొని నేత్రదానానికి అంగీకరించారు. ఈ మేరకు రాజయ్య రెండు కార్నియాలను సేకరించి అవసరమైన వారికి అందించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, మరణానంతరం కూడా మరొకరికి చూపునిచ్చే నేత్రదానం అత్యున్నత దానమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు నేత్రదానంపై అవగాహన పెంపొందించుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజయ్య కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు కుమారుడు రాజ్‌కుమార్, కోడలు రమాదేవి, కుమార్తెలు బొల్లెపల్లి పద్మ, వేముల విజయ, మోతుకూరి స్వర్ణలత, వడ్లకొండ సునీతలు నేత్రదానానికి సహకరించినందుకు పలువురు అభినందనలు తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయిన తీవ్ర విషాద సమయంలోను నేత్రదానానికి అంగీకరించి ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన రాజయ్య కుటుంబ సభ్యుల సేవాభావాన్ని అభినందించారు. వారి మానవతా నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని, మరెందరో నేత్రదానానికి ముందుకు రావడానికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తోట చంద్రయ్య, తులసిరామ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతుకూరి అవినాష్ గౌడ్, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, సభ్యుడు సమ్మయ్య తదితరులు పాల్గొని రాజయ్య కుటుంబ సభ్యులను అభినందించారు. రాజయ్య కుటుంబం చూపిన ఈ మానవతా స్ఫూర్తి సమాజానికి స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# ధర్మపురిలో కాంగ్రెస్ పార్టీ మీడియా సమావేశం.. మాజీ మంత్రుల ఆరోపణలకు కౌంటర్

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూన్ 09



ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘ భవనంలో ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ చిలుముల లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పార్టీ విధేయతకు కట్టుబడి ఉండే నాయకుడని పేర్కొన్నారు. 2006లో జడ్పీటీసీగా అవకాశం కల్పించిన నాయకత్వానికి ఇప్పటికీ కృతజ్ఞతతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. క్యాబినెట్ హోదా లేకపోయినా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఫోటోను తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న నాయకుడు లక్ష్మణ్ కుమార్ అని, అలాంటి నాయకుడిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ధర్మపురి అభివృద్ధి పనుల కోసం నిల్వ చేసిన ఇసుకపై ఇసుక మాఫియా ఆరోపణలు చేయడం మాజీ మంత్రులు జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్‌కు తగదన్నారు. టీఆర్ఎస్ హయాంలోనే ఇసుక వ్యాపారం జరిగిందని, ప్రస్తుతం కేవలం చిన్న వ్యాపారులు మాత్రమే ఇసుక వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. ధర్మపురిలో క్వారీకి సరిపడా ఇసుక లేకపోవడంతో అనుమతులు ఆలస్యమ వుతున్నాయని, ఈ విషయం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కూడా తెలుసని తెలిపారు. అదేవిధంగా, ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాల్సిన నాయకులు కేవలం ఆరోపణలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక అనవసర విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వరి కొనుగోళ్ల అంశంపై కూడా స్పందించిన నాయకులు, రైతుల అనుమతితోనే ధాన్యం తూకాలు జరుగుతున్నాయని, కొనుగోలు కేంద్రాల్లో పెద్దగా సమస్యలు లేవని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలపై సమాధానం చెప్పాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, ధర్మపురి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వాటిని అడ్డుకునే ఉద్దేశంతోనే ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. చివరగా, అవినీతి ఆరోపణలపై అవసరమైతే ప్రమాణాలకు కూడా సిద్ధమని సవాల్ విసిరారు.



## బాధితుడికి అండగా నిలిచిన ఎన్ఆర్ఐ తోట సత్యం

రామడుగు, జూన్ 09 (ప్రజాతీర్పు ప్రతినిధి)

ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడమే నిజమైన మానవత్వమని మరోసారి నిరూపించారు రామడుగు గ్రామానికి చెందిన అమెరికా ఎన్ఆర్ఐ తోట సత్యం. గ్రామానికి చెందిన పల్లాటి చంద్రయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. కుటుంబ పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉండటంతో వైద్య ఖర్చులు భరించడం వారికి భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కర్ణె శ్రీనివాస్, బాధితుడి పరిస్థితిని అమెరికాలో స్థిరపడిన తోట సత్యం దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే తోట సత్యం స్పందించి, పల్లాటి చంద్రయ్య వైద్య చికిత్స కోసం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన అందించిన ఈ సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చిందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయాన్ని సముద్రాల శ్రీనివాస్, చందా అనిల్, కర్ణె శ్రీనివాస్, జెట్టిపెల్లి అశోక్, సిరిగిరి వెంకటేష్, రామడుగు అశోక్‌ల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు తోట సత్యం సేవా దృక్పథాన్ని అభినందించారు. విదేశాల్లో ఉన్నప్పటికీ స్వగ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ, అవసరమైన వారికి అండగా నిలుస్తున్న తోట సత్యం సేవా కార్యక్రమాలు గ్రామస్తులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామస్థులు కొనియాడారు. తమ అభ్యర్థనను మన్నించి వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన తోట సత్యంకు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

- మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి
- మున్సిపల్ పాలకవర్గం, అధికారులు డంపు యార్డు పరిశీలన

హుస్నాబాద్ జూన్ 09 ప్రజాతీర్పు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పలు పారిశుధ్య, భద్రతా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పురపాలక సంఘ పాలకవర్గం, కమిషనర్ కలిసి పట్టణంలోని పొడి చెత్త సేకరణ కేంద్రం, కంపోస్ట్ యార్డు, డంపు యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పురపాలక సంఘం వాహనాలకు అందించాలని ప్రజలకు సూచించారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. చెత్తను కలిపి ఇవ్వడం వల్ల వ్యర్థాల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తి పర్యావరణ కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందన్నారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు డంపు యార్డులో జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ విధానాన్ని పరిశీలించి పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. పట్టణంలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణకు పురపాలక సంఘం కట్టుబడి ఉందని తెలిపారు.

**ఎలక్ట్రీషియన్ సిబ్బందికి పిపిఈ కిట్ల పంపిణీ**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ ఎలక్ట్రీషియన్ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల పిపిఈ కిట్లను చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. విద్యుత్ పనులు నిర్వహించే సిబ్బంది భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమాల్లో కమిషనర్ టి.మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, బూరుగు లత, కోంద రజిత,పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, సావుల మంజుల,పూదరి వరప్రసాద్,కేశవేని రమేష్, గాదెపాక రవీందర్, బత్తుల స్వరూప,గోపగోని శోభన్ బాబు, కో-ఆప్షన్ సభ్యుడు ఎం.డి హసన్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సాధారణ ప్రసవాలకు మొగ్గు చూపాలి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి డిప్యూటి డి.యం.హెచ్.ఒ.

సారంగాపూర్ జూన్ 9 (ప్రజా తీర్పు)

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం భారత ప్రభుత్వంచే ప్రారంభిశీచబడి ఈ రోజుకు 10 సంవస్సరములు పూర్తి కావస్తున్న సందర్భంగా డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి డిప్యూటీ డి. యం. హెచ్.ఒ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సారంగపూర్ లో నిర్వహించిన పిఎంఎస్ ఎంఏకార్యక్రమంలో పాల్గొని పలువురు గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుచు ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలు, పిఎంఎస్ఎంఏ ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులలో పిఎం ఎస్ ఎంఏ కార్యక్రమం ప్రతి నెల 9వ తీది రోజున నిర్వహించబడునని గర్భిణులు అందరు ముఖ్యశీగా 4 మాసముల నుండి 9 మాసముల గర్భిణులు రెండవ, మూడవ ట్రిమిస్టర్ పరీక్షలతో పాటు అనీమియా, హైపర్ టెన్షన్, డయాబెటిక్ వంటి సమస్యలను గుర్తించడం, గర్భిణిలకు కౌన్సెలింగ్ మరియు పోషకాహార సూచనలు ఇవ్వటం,ఏఎంసి సందర్శనలు కాని వారికి అదనపు అవకాశం కల్పించటం, హైరిస్క్ గర్భిణిలను ఎప్పటి కప్పుడు ట్రాక్ చేసి చికిత్స అందించడం జరుగుతుంది అని అన్నారు. కావున ఈ ప్రభుత్వ సేవలను జిల్లాలోని గర్భిణులు అందరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల ఆరోగ్య అధికారి డాక్టర్ రాధరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుర్దుస్, మండల సూపర్వైజర్లు, ఏ ఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

బీర్పూర్ జూన్ 9 (ప్రజా తీర్పు )

బీర్పూర్ మండలంలోని మృతుడు మామిడిపల్లి రిషిక్ తండ్రి ధనుంజయ్, వయసు 16 సంవత్సరాలు, కులం మేదరి, బీర్పూర్ గ్రామం అను నతడు హైదరాబాదులోని పాలిటెక్నిక్ కాలేజీకి వెళ్లడం ఇష్టం లేక తన జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లో తేదీ 9.6 .2026 రోజున వేకువజామున ఉరివేసుకొని చనిపోయినాడు అని మృతుని తండ్రి మామిడిపల్లి ధనుంజయ్ అనునతడు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అశోక్ స్టేషనరీస్ ఆఫీసర్ తెలిపాడు

## కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాలకు భారీ డ్రైవ్

- 9, 10 తేదీల్లో ఇంటర్వ్యూలు
- జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్

(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 9

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ఆధ్వర్యంలో కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 9, 10 తేదీల్లో భారీ నియామక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కతార్‌లోని ప్రతిష్టాత్మక ఆసుపత్రిలో హోమ్‌కేర్ నర్సుల నియామకానికి ఈ డ్రైవ్ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. బి.ఎస్సీ (నర్సింగ్) లేదా జి.ఎన్.ఎమ్ పూర్తి చేసి, కనీసం రెండేళ్ల నర్సింగ్ అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 21 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులు రోజుకు 12 గంటలు, వారానికి ఆరు రోజుల పాటు విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. వారికి నెలకు 5,000 ఖతార్ రియాల్స్ (సుమారు రూ.1.14 లక్షలు) వేతనంతో పాటు ఉచిత నివాసం, వైద్య సదుపాయం, రవాణా, వీసా, విమాన ప్రయాణ సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నమోదు చేసుకున్న నర్సులకు హైదరాబాద్‌లో ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 9440052081, 9440051763, 9440052592, 9440049645 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అలాగే తమ బయోడేటా (సి.వి. )లను శీఎశీఎస్త్రశ్రీశీఝశ్రీఏస్త్రఝఱశ్రీ.ఎశీఎ కు పంపాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి సూచించారు. అర్హతలు కలిగిన నర్సులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దుద్దిళ్ల రాజ్యాంగం.. పోలీసుల రాజ్యం నడుస్తోంది

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
- బిఆర్ఎస్ నాయకులపై వేధింపులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు.. కోరుకంటి చందర్

మంథని, జూన్-09 (ప్రజాతీర్పు)



మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు ఈ సమాజాన్ని అణిచివేస్తూ, తొక్కిపెడుతూ, ఎవరు మాట్లాడితే వారిని జైలుపాలు చేస్తూ రాజ్యమేలుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌ను మంగళవారం తెల్లవారుజామున అరెస్ట్ చేయడంతో రామగుండం సిపి కార్యాలయం చేరుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. పదేళ్లుగా ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నారని, ప్రతి రోజు ఏదో ఒక విధ్వంసంతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని అన్నారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో బండి రాజు ఆత్మహత్య ఘటనలో అక్రమంగా పూదరి సత్యనారాయణగౌడ్‌ను అరెస్ట్ చేశారని ఆరోపించారు. పూదరి అరెస్ట్ చెల్లదని ఇప్పటికే ఒకసారి కోర్టు పేర్కొన్నదని, ఈ సారి కూడా జడ్జి అరెస్ట్‌ను చెల్లదని వెనక్కి పంపించారని చెప్పారు. రామగుండం పోలీసులకు ఖాకీ దుస్తులు వేసుకునే నైతిక హక్కు లేదని, ఇప్పుడు వారు తలలు ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. మంథనిలో ప్రస్తుతం దుద్దిళ్ల శ్రీధర్ రాజ్యాంగం, పోలీసుల రాజ్యం నడుస్తోందని, డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుకావడం లేదని అన్నారు. రాజ్యాంగం పుస్తకం పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనికి వచ్చి దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్టుకుని ప్రమాణస్వీకారం చేశారని, కానీ మంథనిలో అదే రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని విమర్శించారు. గతంలో తనపై రౌడీషీట్ పెట్టించారని, అయినా తాము వారిని, వారికి సహకరించిన పోలీసులను వదిలిపెట్టలేదని పేర్కొన్నారు. రాత్రి రెండు గంటలకు పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేసిన దుద్దిళ్ల శ్రీధర్, ఆయన సోదరుడు హైదరాబాద్‌లో ఎక్కడ ఉన్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. వారికి వత్తాసు పలుకుతున్న పోలీసులను వదిలిపెట్టమన్నారు. దుద్దిళ్ల రాజ్యాంగం ఎక్కువ రోజులు నడవదని, ఇంకా రెండున్నర సంవత్సరాలే మిగిలి ఉన్నాయని అన్నారు. ఆ తర్వాత ఇదే రోడ్డుపై మీ కుటుంబ సభ్యులు కూడా కన్నీరు పెట్టుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. గౌడ్, కాపు వర్గాల్లో అంతర్గత విభేదాలు సృష్టించి హైదరాబాద్‌లో దుద్దిళ్ల శ్రీధర్ మంట కాగుతున్నాడని ఆరోపించారు. రామగుండం పోలీసులను ఇప్పటికే హెచ్చరించినా మార్పు కనిపించడం లేదన్నారు. జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తామని ఇప్పటికే ప్రకటించామని, ఆ కార్యక్రమం చేపడితే తమను నిర్బంధించడానికి జైళ్లు కూడా సరిపోవని వ్యాఖ్యానించారు. ఐపిఎస్ అధికారులు రాజ్యాంగాన్ని రక్షించే విధంగా పని చేయాలని, కానీ ఇక్కడ రాజ్యాంగం అవమానించబడుతోందని అన్నారు. ఇది యూనిఫాంపై కూడా మచ్చగా మిగులుతుందని పేర్కొన్నారు. బండి రాజు తమ్ముడు ఇచ్చిన స్టేట్‌మెంట్, బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు ఇస్తామని రాజు మృతికి కారకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి బాండ్ పేపర్‌పై రాసి ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. అయితే ఆ వ్యక్తి కాంగ్రెస్ నాయకుడు కావడంతో బాధిత కుటుంబానికి న్యాయం జరగకుండా చేయడానికి, అతడిని కాపాడేందుకు, దుద్దిళ్ల శ్రీధర్‌కు వత్తాసు పలకడానికి పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేశారని ఆరోపించారు. అసలు నిందితుడిని వదిలేసి పూదరిని అరెస్ట్ చేయడం దౌర్భాగ్యమని అన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్ఐలు, సిఐలను జైలుకు పంపించే ప్రయత్నాలు జరిగినప్పుడు తాను వారిని కాపాడానని, ఇప్పుడు ఆ విశ్వాసం కూడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో మంథని సిఐ రాజు, ఏసిపి రమేష్‌లను హెచ్చరించారు. మరో రెండున్నర సంవత్సరాల్లో కె సి ఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడుతుందని, పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు, ప్రభుత్వం కలిసి ప్రజలకు సేవలందించాయని పేర్కొన్నారు. గంజాయి కుట్ర వ్యవహారంలో అప్పటి సిపి దుగ్గల్ సహకరించకపోవడంతో దుద్దిళ్ల శ్రీధర్ హైదరాబాద్ పోలీసులను ఆశ్రయించిన విషయాన్ని గుర్తు చేశారు. దుద్దిళ్ల శ్రీధర్ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటారని అన్నారు. కాటారం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రామగుండం కమిషనరేట్ పరిధిలో పోలీసులు తమను కేసులతో అణిచివేయలేరని, దుద్దిళ్ల శ్రీధరో తామో తేల్చుకుంటామని అన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా తనను, తన భార్యను అంతం చేసే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. పోలీసులు రాజ్యాంగాన్ని అనుసరించి పని చేయాలని, ఖాకీ యూనిఫాం గౌరవాన్ని కాపాడుతూ ప్రజల్లో నమ్మకం పెంచేలా వ్యవహరించాలని సూచించారు. ఇదే సందర్భంగా బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పోలీసులకు భవిష్యత్తులో తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలను వేధించే ప్రయత్నాలు చేస్తే ప్రజలు సహించరని అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారనే భావన కలుగుతోందన్నారు. పూదరి సత్యనారాయణగౌడ్‌పై నమోదు చేసిన కేసును కోర్టు తిరస్కరించిందంటే పోలీసులు ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. శ్రీధర్‌బాబు, మక్కాన్‌సింగ్ చెప్పారని పని చేస్తే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పని చేయాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలని సూచించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను కాంగ్రెస్ కార్యాలయాలుగా మార్చే పరిస్థితి తీసుకురావద్దని, పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేసేలా సిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు, లైసెన్సు రద్దు

- మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ, ఎస్సై

హుస్నాబాద్ జూన్ 09 ప్రజాతీర్పు

హుస్నాబాద్ మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ, ఎస్సై పాకాల లక్ష్మారెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా డీలర్లకు పలు సూచనలు జారీ చేశారు. రైతులకు నాణ్యమైన సన్న రకం వడ్ల విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాల విక్రయం లేదా ఎరువులు,పురుగుమందులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ప్రతి షాపులో స్టాక్ బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ నిబంధనలను ఉల్లంఘించే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించిన పట్టణ పోలీసులు

(అనంతుల శ్రీనివాస్ గౌడ్ ప్రజా తీర్పు సూర్యాపేట ప్రతినిధి) జూన్ 09



జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు సూర్యాపేట పట్టణంలో 60 ఫీట్ల రోడ్డు, ఇతర ప్రాంతాల్లో పాఠశాలలు కళాశాలలు ఉన్న ప్రాంతాలలో దుకాణాల నందు పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీలు నిర్వహించిన పోలీసు సిబ్బంది దుకాణ నిర్వాహకులకు విద్యాసంస్థలు ఉన్న ప్రాంతంలో దుకాణాల నందు మత్తు పదార్థాలకు సంబంధించిన పొగాకు ఉత్పత్తులు కానీ ఇతర పదార్థాలు కానీ అమ్మ వద్దు అని తెలియజేశారు.




## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- నర్సంపేట ఆర్డిఓ కార్యాలయంలో డి టి. శివానీకి ఏ ఐ ఎఫ్ డి ఎస్ వినతి పత్రం

**నర్సంపేట జూన్ 9 (ప్రజాతీర్పు)**

నర్సంపేట, విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నర్సంపేట ఆర్డిఓ కార్యాలయంలో . డి టి. శివానీ కి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏ ఐ ఎఫ్ డి ఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్త నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలు "ఏకరవ పెట్టిన గొంగడి అక్కవ" అనే చందంగా ఉన్నాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని, సమయానికి అన్ని సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, స్కూల్ క్యాంపస్‌లో పుస్తకాలు, యూనిఫామ్‌లు విక్రయించే పాఠశాలల పర్మిషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉపాధ్యాయ, ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, జిల్లా స్థాయిలో డి ఎఫ్ ఆర్ సి డిస్ట్రిక్ట్ ఫీజు రెగ్యులేటరీ కమిటీని వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పాఠశాల ఫీజు వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యా సంస్థలలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు 25% సీట్లను ఉచితంగా అందించాలని తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడిపే పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మార్త నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ విద్యార్థి సంఘం వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కాలేపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## గడీ బురుజు స్థలాలపై రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని డిమాండ్

**కోరుట్ల, జూన్ 9 (ప్రజాతీర్పు)**

కోరుట్ల పట్టణంలోని చారిత్రాత్మక గడీ బురుజు ఆస్తులు, ఖాళీ స్థలాల విషయంలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేపట్టవద్దని అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు సబ్-రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించారు. అఖిలపక్ష ప్రజా సంఘాల ప్రతినిధులు డాక్టర్ పేట భాస్కర్, ఎం.డి. ముజాహిద్ ఆధ్వర్యంలో సబ్-రిజిస్ట్రార్ డి. అశోక్‌ను కలిసి, గడీ బురుజు స్థలాలను ప్రజా ఆస్తిగానే కొనసాగించాలని కోరారు. నకిలీ పత్రాల ఆధారంగా ప్రజా ఆస్తిని ప్రైవేటు వ్యక్తుల పేర్లపై నమోదు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.వారి ప్రకారం, గడీ బురుజు ఆస్తి చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన ప్రజా సంపదగా గుర్తింపు పొందిందని, దీనిపై గతంలో కూడా ప్రజా సంఘాలు ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు నిర్వహించాయని పేర్కొన్నారు. సుమారు 30 మంది కౌన్సిలర్ల సంతకాలతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల గడీ బురుజు స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ జరిగినట్లు సమాచారం రావడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని నాయకులు తెలిపారు. ఒకవేళ రిజిస్ట్రేషన్ జరిగి ఉంటే, ఏ ఆధారాలపై అనుమతి ఇచ్చారో, సమర్పించిన పత్రాలు నిజమైనవో కాదో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.అలాగే ఆస్తికి సంబంధించిన రిజిస్ట్రేషన్ వివరాలు,యాజమాన్య పత్రాలు, లీగల్ హెయిర్ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, సర్వే నంబర్లు, హద్దులు, ఎన్‌కంబ్రెన్స్ మరియు ఇండెక్స్ రికార్డులు సహా అన్ని ఆధారాలను పూర్తిగా బహిర్గతం చేయాలని కోరారు. గడీ బురుజు ఆస్తి వ్యవహారంలో పూర్తి పారదర్శకత పాటించి, ఏవైనా అక్రమాలు జరిగి ఉంటే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో చింత భూమేశ్వర్, శనిగారపు రాజేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## గడి పాఠశాల ఉపాధ్యాయులతో ఉత్సాహంగా బడి బాట కార్యక్రమం

- నాణ్యమైన విద్య కావాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలి – హెచ్‌ఎం నునావత్ రాజు

**కోరుట్ల జూన్ 09 (ప్రజాతీర్పు)**

కోరుట్ల మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ఎస్పి క్యాంప్, గడి కల్లూరు రోడ్‌లో బడి బాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ ఉత్సాహంగా నిర్వహించారు. బడి ఈడు వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రీ-ప్రైమరీ తరగతులను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని, చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే విధంగా విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు.బడి బాట కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు గడి పాఠశాలలో 56 మంది నూతన విద్యార్థులు చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ రవూఫ్, ఎస్. పూర్ణచందర్, ధనలక్ష్మి, సుమలత, భవాని, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు హిమగిరి, ప్రసన్న లక్ష్మి, మాధవి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నెల 100కు పైగా ఫోన్స్ రికవరీ చేస్తున్న జిల్లా పోలీస్






- జిల్లాలో 13 వ సారి బాధితులకు మొబైల్స్ అందించిన ఎస్పీ నరసింహ ఐపిఎస్
- కె.నరసింహ ఐపీఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్ ప్రజా తీర్పు సూర్యాపేట ప్రతినిధి) జూన్ 09**

ఈరోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 102 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారి చేతుల మీదుగా 13వ సారి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా ఉంటే నష్టాలు తప్పవు, అప్రమత్తంగా ఉండాలి సురక్షితంగా ఉండాలి అన్నారు, అత్యాశకు పోయి, ఆదమరిచి ఉన్నా సైబర్ మోసగాళ్లు ఆర్థిక నష్టం కలిగిస్తారు అన్నారు. సమాజంలో మంచిని సమర్థించాలి చెడును ప్రశ్నించాలి అప్పుడే మన భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించగలుగుతాం, సమాజంలో చెడు ఎక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరుగుతుంది సమాచారం ఇవ్వాలి, పిల్లలకు కష్టపడే తత్వాన్ని నేర్పించండి వృత్తుల పట్ల ప్రజల పట్ల సమాజం పట్ల గౌరవాన్ని సామాజికంగా ఎదగటాన్ని నేర్పించండి అని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం, ఆర్థిక పరమైన అంశాలకు వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు, ఇతర రాష్ట్రాల వారి నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే జజు×= పోర్టల్ ( ష్ట్రిజూం://ష్ష్ష.ఎవఱతీ.స్త్రశీజ.అఅ ) నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగినది అన్నారు.

### అత్యాశకు పోవద్దు

ప్రజలు అత్యాసకు పోయి సైబర్ మోసాల బారిన పడోద్దు తక్కువ వడ్డీకి లోన్స్ ఉన్నాయి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు, బహుమతులు వచ్చాయి అంటే నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, మీ పిల్లలు డ్రగ్స్, అమ్మాయిల రవాణా లాంటి కేసుల్లో చిక్కుకున్నారు డిజిటల్ అరెస్ట్ చేస్తాం అని జదీ×, జ×ణ లాంటి దర్యాప్తు సంస్తల పేర్లు చెప్పి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇది నమ్మవద్దు డిజిటల్ అరెస్ట్ అబద్దం అన్నారు.

### ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్

పోలీసు మీకోసం ఉన్నారు, ప్రజా భద్రతలో అనుక్షణం కృషి చేస్తున్నాము, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘిక చర్యలు, అక్రమ రవాణా పై పోలీసుకు సమాచారం ఇవ్వాలి, సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యలు, అక్రమాలు, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు, వీటిపై మాకు సమాచారం ఇవ్వండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు, ప్రజలు పోలీసులకు మిత్రులుగా ఉంటూ నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలి అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ సైబర్ వారియర్స్, డ్రగ్స్ నిర్మూల వారియర్స్ లాగా ఉండాలి వీటిపై సమాచారం ఇస్తే మీరు పోలిసుతో భాగస్వామ్యం అయినట్లే, సైబర్ మోసాల గురించి చుట్టుపక్కల వారికి అవగాహన కలిగించాలి. పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు..లి పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ గారికి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను జజు×= అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.




## పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

- విలువ ఆధారిత అటవీ ఉత్పత్తులపై గ్రామస్తులకు అవగాహన
- పెద్దపల్లి అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 9**

పర్యావరణ పరిరక్షణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పెద్దపల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి సతీష్ కుమార్ అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, అటవీ ఉత్పత్తుల వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

కార్యక్రమాల్లో భాగంగా అంతర్గాం మండలం కుందన్‌పల్లి గ్రామంలోని అర్బన్ ఫారెస్ట్ పార్కులో స్థానిక గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చీపురు గడ్డి, తేనె, జిగురు, ఇప్ప పూలు వంటి అటవీ ఉత్పత్తుల ద్వారా విలువ ఆధారిత కార్యకలాపాలపై వివరించారు. అలాగే అర్బన్ ఫారెస్ట్ పార్కు ప్రాంగణంలో వర్మీ కంపోస్ట్ తయారీ విధానాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బందితో పాటు 62 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. అదే విధంగా మంథని మండలం ఖాన్సాపేట్ గ్రామంలో మంథని అటవీ రేంజ్ అధికారి వినయ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అటవీ ఉత్పత్తుల సేకరణ, వర్మీ కంపోస్ట్ తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖాన్సాపేట్ సర్పంచ్, ఉప సర్పంచ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అటవీ శాఖ సిబ్బంది, 38 మంది గ్రామస్తులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అడవులపై ఆధారపడి జీవించే ప్రజలు అటవీ ఉత్పత్తులను సేకరించే సమయంలో పర్యావరణానికి హాని కలగకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. అడవుల సంరక్షణతో పాటు వర్మీ కంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువుల తయారీ ద్వారా అదనపు ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో కొమురయ్య, తిరుపతి, నర్సయ్య, రవి, శ్రీకాంత్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీకి భూమి పూజ

- నెరవేరనున్న ఆరు సంవత్సరాల కల.
- తప్పనున్న చెట్ల కింద ప్రమాణ స్వీకారం.

**(వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట ) జూన్ 9**

మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయపల్లి గ్రామంలో గత ఆరు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాలకవర్గానికి చెట్ల కింద ప్రమాణస్వీకారం చేయబడిన పాలకవర్గానికి విముక్తి కలిగించడానికి ఈరోజు నూతనంగా గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసి ముగ్గు పోశారు ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ అంసి మనోహర్, ఉప సర్పంచ్ షేక్ సద్దాం హుస్సేన్, వార్డ్ మెంబర్లు పొన్న మమత, కరంటోడ్ కాజల్,బోనాల బాలు,చేపూరి శిరీష కేతావత్ రవి,మాలోత్ సాగర్, మాలోత్ శాంతిమరియు కార్యదర్శి అనిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జగిత్యాల డిటిఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల పాత బస్టాండ్ టూరిస్టు బస్సుల అసోసియేషన్

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 09**

జగిత్యాల డిటిఓ గా సందాని మహమ్మద్ ఇటీవలే పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జగిత్యాల పాత బస్టాండ్ టూరిస్ట్ బస్సుల అసోసియేషన్ కమిటీ మంగళవారం జగిత్యాల డిటిఓ సందాని మహమ్మద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిటిఓ ను సన్మానించి, అభినందనలు తెలిపారు. డిటిఓ ను కలిసిన వారిలో జగిత్యాల పాత బస్టాండ్ టూరిస్ట్ బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కాలగిరి రఘుపతి రెడ్డి, సభ్యులు దుంపల ప్రభాకర్ రెడ్డి, చుక్క నవీన్, కిషన్, రమేష్, రాజేందర్, అద్దె బస్సు యజమానుల సంఘం జగిత్యాల డిపో అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి చుక్క వేణుగోపాల్, ప్రజాక్రాంతి తెలుగు దినపత్రిక జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కాసం శ్రీనివాస్ రెడ్డి, ఉన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో బీర్పూర్ మండల టాపర్ అక్షర హైస్కూల్

- విద్యార్థినినీ ఘనంగా సన్మానించి అభినందించి న జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్

**(చంద్రశేఖర్, ప్రజా తీర్పు బీర్పూర్) జూన్ 9**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని 'అక్షర ఉన్నత పాఠశాల' మరోసారి సంచలన విజయంతో వార్తల్లో నిలిచింది. ఈ విద్యా సంవత్సరం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థిని మోతుకూరి హర్షిని మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి, బీర్పూర్ మండల టాపర్‌గా రికార్డు సృష్టించింది. ఈ అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని హర్షిని నీ , వారి తల్లిదండ్రులను జిల్లా మంత్రివర్యులు ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తమ కార్యాలయంలో ప్రత్యేకంగా శాలువా కప్పి, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని హర్షిని అభినందించిన అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.అక్షర పాఠశాల సాధించిన ఈ గొప్ప విజయానికి కారణమైన పాఠశాల యాజమాన్యానికి, నిరంతరం శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి మరియు విద్యార్థిని తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. హర్షిని భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదువుకుని, సమాజంలో మంచి స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. తను ఎదగడమే కాకుండా భవిష్యత్తులో మరో పది మందికి సహాయం చేసే స్థాయికి చేరుకోవాలని ఆయన విద్యార్థినికి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అక్షర పాఠశాల కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థిని హర్షిని మండల టాపర్‌గా నిలవడం, మంత్రివర్యులు స్వయంగా అభినందించడం పాఠశాల కుటుంబానికి ఎనలేని సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ గౌరవం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించడానికి తమకు ఎంతో ప్రోత్సాహకరంగా నిలుస్తుందని తెలిపారు. ఇప్పటివరకు తమ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, వారి ఎదుగుదలే తమకు అసలైన సంతోషమని అన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించడంలో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిరంతర కృషి మరువలేనిదని, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టాపర్ హర్షిని తల్లిదండ్రులు మోతుకూరి విజయ్ – రజిత కోల రాజు , చిలుముల లక్ష్మణ్ ,పాఠశాల ఉపాధ్యాయ బృందం, మరియు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

# రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా పెంచే పండు ఏదో తెలుసా?





రక్తంలో తక్కువ ప్లేట్‌లెట్లు ఉండటం చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఇవి రక్తం గడ్డకట్టే సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. రక్తంలో ప్లేట్‌లెట్లు తక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే ప్లేట్‌లెట్లను పెంచడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. డెంగ్యూ బారిన పడిన వారిలో..

రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా పెంచే పండు ఏదో తెలుసా? ప్లేట్‌లెట్లు.. రక్తం గడ్డకట్టడానికి, రక్తస్రావం ఆపడానికి, గాయాలు వేగంగా మానడానికి సహాయపడతాయి. రక్తంలో తక్కువ ప్లేట్‌లెట్లు ఉండటం చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఇవి రక్తం గడ్డకట్టే సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. రక్తంలో ప్లేట్‌లెట్లు తక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే ప్లేట్‌లెట్లను పెంచడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. డెంగ్యూ బారిన పడిన వారిలో ఈ సమస్య సర్వసాధారణం. డెంగ్యూ రోగుల్లో ప్లేట్‌లెట్లు అకస్మాత్తుగా తగ్గుతాయి. ఇది రోగికి ప్రాణాంతకం కావచ్చు. ఈ సమస్యను మందులతో తాత్కాలికంగా తగ్గించగలిగినప్పటికీ.. దీర్ఘకాలిక శ్రేయస్సు కోసం సరైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఈ సమయంలో కొన్ని ఆహారాలు తీసుకోవాలి. కొందరు ఈ టైంలో బొప్పాయి తినాలని అంటుంటారు. మరికొందరు కివి రక్తంలో ప్లేట్‌లెట్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని అంటుంటారు. కానీ ఏది వాస్తవానికి ప్రభావవంతంగా ఉంటుందో ఇక్కడ తెలుసుకుందాం.. విటమిన్ సి

### కివిజి

ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా రక్త నాళాల బలాన్ని కాపాడుతుంది. కివిలో ఫోలేట్ ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాలు,ప్లేట్‌లెట్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. రక్తం ఏర్పడటంలో ఫోలేట్ పాత్ర చాలా కీలకం. కివిలో పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ప్లేట్‌లెట్లను ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. కివి జీర్ణక్రియకు సహాయపడుతుంది. జీర్ణక్రియ, పోషకాల శోషణకు సహాయపడే ఆక్టినిడిన్ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. తద్వారా రక్త ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుంది. కివి తినడం వల్ల జ్వరం తర్వాత కోలుకోవడానికి సహాయపడే పొటాషియం, ఫైబర్‌ను అందిస్తుంది. ఇందులో నీరు, ఎలక్ట్రోలైట్లు అధికంగా ఉంటాయి. కివి వాపును తగ్గిస్తుంది. ఇది ఎముక మజ్జ బాగా పనిచేయడానికి, ప్లేట్‌లెట్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది.



### బొప్పాయిజి

బొప్పాయిలో విటమిన్ సి కూడా సమృద్ధిగా ఉంటుంది. కానీ కివి కంటే కొంచెం తక్కువ. డెంగ్యూ సమయంలో ప్లేట్‌లెట్లను పెంచడంలో బొప్పాయి ఆకుల రసం ప్రభావవంతంగా ఉంటుంది. బొప్పాయిలో బీటా-కెరోటిన్, ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి వేగంగా కోలుకోవడానికి సహాయపడతాయి. బొప్పాయిలోని పపైన్ ఎంజైమ్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది, తద్వారా శరీరం పోషకాలను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. ప్లేట్‌లెట్లను పెంచుతుంది. బొప్పాయిలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇది నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. మొత్తం కణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. బొప్పాయిలోని కైమోపాపైన్, పపైన్ అనే పదార్థాలు మంటను తగ్గిస్తాయి.

# ఆకులతో ఆరోగ్యం!



ఆకులతో ఆరోగ్యం! ఆయుర్వేదంలో 'నేరేడు'ది ప్రత్యేక స్థానం. దీని పండ్లు మాత్రమే కాదు.. ఆకులు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అనేక ఔషధ గుణాలతో నిండిన నేరేడు ఆకులు.. వివిధ వ్యాధులను నివారించడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు.

ఆయుర్వేదంలో 'నేరేడు'ది ప్రత్యేక స్థానం. దీని పండ్లు మాత్రమే కాదు.. ఆకులు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అనేక ఔషధ గుణాలతో నిండిన నేరేడు ఆకులు.. వివిధ వ్యాధులను నివారించడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. నేరేడు ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల ఆరోగ్యంగా మారుతాయి. వీటిలోని ఆయుర్వేద సమ్మేళనాలు.. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. నేరేడు ఆకుల కషాయం తాగితే.. విరేచనాలు ఇట్టే తగ్గిపోతాయి. కాలేయం పనితీరు కూడా మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలూ తగ్గిపోతాయి. నేరేడు ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలం. ఇవి రక్తంలో చక్కెర విడుదలను నియంత్రిస్తాయి. దాంతో, షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అలా.. మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుతాయి. భోజనానికి ముందు.. ఓ టీస్పూన్ నేరేడు ఆకుల రసాన్ని తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. నేరేడు ఆకుల రసంలో కొద్దిగా ధనియాలు వేసి తాగితే.. జ్వరం తగ్గిపోతుంది.




## ఏయే వ్యాధులు ఉన్నవారు ఏయే మిల్లెట్స్‌ను తింటే ఫలితం ఉంటుంది..?

ప్రస్తుతం చాలా మందికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది. అందుకనే ఆరోగ్యంగా ఉండడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం చేయడంతోపాటు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకుంటున్నారు. అందులో భాగంగానే ఒకప్పుడు మన పూర్వీకులు తిన్న చిరు ధాన్యాలను ఇప్పుడు చాలా మంది తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. చిరు ధాన్యాలనే సిరి ధాన్యాలు, మిల్లెట్స్ అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం చాలా మంది వీటిని తింటున్నారు. మిల్లెట్స్‌ను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. అందుకనే చాలా మంది తమ రోజు వారి ఆహారంలో మిల్లెట్స్‌ను భాగం చేసుకుంటున్నారు. మిల్లెట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది అనేక వ్యాధులను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. అయితే మిల్లెట్స్‌లో అనేక రకాలు ఉంటాయి. మనకు ఉన్న భిన్న రకాల వ్యాధులను బట్టి భిన్నమైన మిల్లెట్స్‌ను తినాల్సి ఉంటుంది. అప్పుడే ఆశించిన స్థాయిలో ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.



## పాలకూర జ్యూస్‌ను తాగుతున్నారా..? అయితే ఈ జాగ్రత్తలను పాటించాల్సిందే..!

పాలకూర మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. పాలకూరతో చేసే వంటలను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. దీంతో అనేక కూరలు, ఇతర వంటకాలను చేయవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే పాలకూరను తరచూ తినాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. పాలకూరలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని పోషకాలకు నెలవుగా అభివర్ణిస్తుంటారు. పాలకూరను రోజూ తినడం కన్నా జ్యూస్ చేసి తాగితే మేలు అని చాలా మంది బావిస్తుంటారు. ఉదయం పరగడుపునే దీని జ్యూస్‌ను తాగుతుంటారు కూడా. అయితే పాలకూర జ్యూస్‌ను రోజూ తాగే వారు కొన్ని జాగ్రత్తలను తప్పక పాటించాలని, లేకపోతే లాభం కలగకపోగా నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.



## కిడ్నీలకు గండాలు దీర్ఘకాలపు మందులు

మానవ శరీర ప్రధాన వ్యవస్థల్లో మూత్రపిండాలు ఒకటి. రక్తాన్ని శుద్ధి చేయడంలో, రక్తపోటును నియంత్రించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో లేకపోతే కిడ్నీలు ప్రమాదంలో పడినట్టే. కాబట్టి, బీపీ, షుగర్ ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, జీవితకాలం మందులు వాడేవారు, పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్‌కు అలవాటుపడిన వారు.. తరచూ మూత్రపిండాల పనితీరును పరీక్షించుకోవాలి. అందులోనూ, ఈ మధ్యకాలంలో కిడ్నీ వ్యాధులు పెరిగిపోతున్నాయి. డయాలసిస్ రోగుల సంఖ్య కూడా అధికం అవుతున్నది. మనదేశంలో 18 శాతానికి పైగా జనాభాకు ఏదో ఒక రకం కిడ్నీ జబ్బులు ఉన్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ కూడా మూత్రపిండ వ్యాధులకు దారితీస్తున్నాయి. అందువల్ల, ఈ తరహా ఔషధాలు అనివార్య మైనప్పుడు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మూత్రపిండ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020